


# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 20-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 301 రూ॥ 6.00








# చిన్న వయసులోనే సామర్థ్యాన్ని నిరూపించుకున్న మంత్రి రామ్మోహన్‌నాయుడు

## మోదీ మంత్రివర్గంలో అతి పిన్న మయస్కుడిగా ప్రవేశం






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- పౌర విమానయాన మంత్రిత్వశాఖను సమర్ధవంతంగా నిర్వహణ
- ఐదేళ్లలో దేశంలో 50 విమానాశ్రయాలు నెలకొల్పే లక్ష్యం
- విద్యావంతుడు కావడంతో వివిధ కేంద్ర కమిటీల్లో స్థానం
- ఏపీలో రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టిన నేత
- శ్రీకాకుళంలో తిరుగులేని పట్టు సాధించిన సమర్థనాయకుడు
- తెలుగుదేశం అండతో రాజకీయ ప్రస్థానం
- అంచెలంచెలుగా దూసుకుపోతున్న వైనం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ప్రస్తుతం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేస్తున్న కింజరపు రామ్మోహన్‌నాయుడుతెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు మాత్రమే కాదు, దివంగత మాజీ కేంద్ర మం త్రి, ఎర్రంనాయుడు తనయుడు. మంచి విద్యావంతుడు, ప్రధాని మోదీ మంత్రివర్గంలోకి తీసు కున్న అతి పిన్న వయస్కుడు కూడా ఈయనే! ఎప్పుడూ చిరునవ్వుతో, నిగర్విగా, పెద్దల పట్ల గౌరవంతో మెలిగే రామ్మోహన్‌నాయుడు, తన మంత్రిత్వశాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మంత్రిగా పేరుపడ్డారు. ఆయన మొత్తం మూడుసార్లు 16వ, 17వ, 18వ లోక్‌సభకు ఎంపీగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఆయన శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహి స్తున్నారు. 2014లో మొట్టమొదటిసారి తెలుగుదేశం తరపున లోక్‌సభకు ఎన్నికైన ఆయన, 2019, 2024 సంవత్సరాల్లో కూడా అదే పార్టీ తరపున పోటీచేసి విజయం సాధించి స్థానిక రాజకీయంలో తన పట్టును నిలుపుకున్నారు. అంతేకాదు ఆయన టీడీపీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా కూడా కొనసాగుతున్నారు. అంతేకాదు లోక్‌సభలో టీడీపీ పక్ష నాయకుడు కూడా! పుర్ డ్యూ యూనివర్సిటీనుంచి ఎలక్ట్రానిక్స్‌లో బీఎస్‌సీ పూర్తిచేసి, లాంగ్ ఐలాండ్ యూనివర్సిటీనుంచిఎంబీఏ పట్టా పుచ్చుకున్నారు. 2024 జూన్ 9న ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మం త్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ శాఖను నిర్వహిస్తున్న 33వ మంత్రి ఈయన!

మంత్రిగా ఆయన విమానయాన రంగంలో మౌలిక సదుపాయాల ఆధునికీకరణకు, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ మంత్రిత్వశాఖ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. రాబోయే ఐదేళ్ల కాలంలో దేశంలో 50 కొత్త విమానాశ్రయాలు నెలకొల్పాలన్నది ఆయన సంకల్పం. 2047 నాటికి దేశంలో 350 ఎయిర్‌పోర్ట్‌లు నిర్మించాలన్న దీర్ఘకాలిక లక్ష్యంలో భాగంగా వచ్చే ఐదేళ్ల కాలంలో 50 కొత్త విమానాశ్రయాలు నెలకొల్పే ప్రక్రియను పూర్తిచేయాలన్న లక్ష్యంతో ముందుకెళుతున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ, విమాన ప్రమాదాలపై విచారణను మరింత పారదర్శకంగా నిర్వహించడం, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ)ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఈ దిశగా చర్యలు చేపడుతున్నారు కూడా. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగు తున్న నేపథ్యంలో సురక్షిత విమాన ప్రయాణాలపై ఆయన ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తున్నారు. ముఖ్యంగా దేశీయ విమానాల నిర్వహణను మరింత సరళతరం చేయడమే కాకుండా, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు.

ప్రత్యేకించిన ప్రాంతీయ రూట్లలో విమాన ప్రయాణాలను సామాన్యులకు మరింత అందుబాటు లోకి తెచ్చేందుకు వీలుగా ఆయా మార్గాల్లో ఫిక్స్‌డ్ రేట్లను అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా "ఫేర్ సే ఫర్సత్" వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. సాంకేతిక పరంగా వైమానిక రంగాన్ని మరింత పరిపుష్టం చేసే ప్రక్రియలో భాగంగా బెంగళూరులో ఎయిర్‌బస్‌కు సంబంధించి 'ఇండియా టెక్నాలజీ సెంటర్'ను ప్రారంభించారు. ప్రాజెక్టు టైమ్ లైన్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు సంబంధించిన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను కూడా ఆయన ప్రారంభించారు.

శ్రీకాకుళం జిల్లాలోని నిమ్మాడలో, కింజరపు ఎర్రంనాయుడు, విజయకుమారి దంపతులకు 1987 డిసెంబర్ 18న రామ్మోహన్‌నాయుడు జన్మించారు. ఎర్రంనాయుడు టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించేవారు. తర్వాతి కాలంలో శ్రీకాకు ళం నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీచేసి గెలిచారు. 1996-98 మధ్యకాలంలో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిగా పనిచేశారు. రామ్మోహన్ నాయుడు తన ప్రాథమిక విద్యాభ్యాసాన్ని శ్రీకాకుళంలో పూర్తిచేసి తర్వాత, ఢిల్లీలోని ఆర్.కె.పురం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో విద్యాభ్యాసంకొనసాగించారు. తర్వాత యు.ఎస్.లోని పుర్‌డ్యూ యూని వర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరిం గ్‌లో బ్యాచులర్ డిగ్రీని పూర్తిచేశారు. అనంతరం లాంగ్ ఐలాండ్ యూని వర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పుచ్చుకున్నారు. భారత్‌కు రాకముందు ఏడాదికాలం సింగపూర్‌లో ఉద్యోగం చేశారు. ఈయన బాబాయి కింజరపు అచ్చంనాయుడు టీడీపీలో సీనియర్ నాయకుడిగా వున్నారు. ఈయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా కూడా పనిచేశారు.

రామ్మోహన్‌నాయుడు 2017లో శ్రావ్య బండారును వివాహమాడారు. ఈమె తెలుగుదేశం పార్టీకిచెందిన మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి కుమార్తె. 2012లో తండ్రి ఎర్రం నా యుడు కారు ప్రమాదంలో మరణించడంతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2013లో శ్రీకాకు ళం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. 2014 సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం తరపున పోటీచేసి 127576 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఎంపీగా ఆయన, విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని ఒక ప్రైవేటు బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి 327901 ఓట్ల మెజారిటీతో అప్రతిహత విజయాన్ని నమోదు చేశారు. తర్వాత ప్రధాని నరేంద్రమోదీ కేబినెట్‌లో కేం ద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి ఇప్పటికీ ఇదే పదవిలో కొ నసాగుతున్నారు.

పార్లమెంట్‌కు హాజరు కావడంలో రామ్మోహన్‌నాయుడు ఎంతో క్రమశిక్షణతో వ్యవహరిస్తారు. పార్లమెంట్‌కు సభ్యుల సగటు హాజరు 84% వుండగా, ఈయన 90% హాజరుతో పార్లమెంట్ సభ్యుడిగా తన నిబద్ధతను చాటిచెప్పారు. ఈయన హాజరు రాష్ట్ర సగటు హాజరు 79% కంటే కూడా అధికం కావడం గమనార్హం. ఆయన ఇప్పటివరకు పార్లమెంట్‌లో 69 ప్రశ్నలు లేవనెత్తా రు. ఇది జాతీయ సగటు 49, రాష్ట్ర సగటు 49 కంటే అధికం. ఇక 34 పార్లమెంట్ చర్చల్లో పాల్గన్నారు. ఇది రాష్ట్ర సగటు 13, జాతీయ సగటు 14.5 కంటే ఎక్కువ! ఈ విశ్లేషణను పరిశీలి స్తే పార్లమెంట్ సభ్యుడిగా ఆయన తన విధిని చక్కగా నిర్వర్తిస్తున్నట్టు స్పష్టమవుతుంది. ఆయన రైల్వే, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీలో, పర్యాటక& సాంస్కృతిక మంత్రిత్వశాఖకు సంబంధించిన కన్సల్టేటివ్ కమిటీ, వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ, 16వ లోక్‌సభలో అధి కార భాషా శాఖలో సభ్యులుగా పనిచేశారు.

ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 72వ సమావేశానికి ఆయన భారత్ తరపున ప్రాతినిధ్యం వ హిస్తూ, నిరాయుధీకరణపై ఏర్పాటు చేసిన మొదటి కమిటీ 22వ సమావేశంలో పాల్గన్నారు. బహుపాక్షిక సహకారం ద్వారా, ఐరాసా ఆదర్శాలకు అనుగుణంగా ప్రపంచ శాంతికి భారత్ కట్టు బడి వున్నదని ఈ సందర్భంగా ఆయన నొక్కి చెప్పారు. అంతేకాదు అణు నిరాయుధీకరణ, అణ్వస్త్రవ్యాప్తి నిరోధక యత్నాల ప్రాధాన్యతను ఆయన స్పష్టంగా వివరించారు.

2019లో న్యూస్ మినిట్‌లో వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి పాలనను విమర్శిస్తూ ఒక వ్యాసం రాసారు. మే నుంచి సెప్టెంబర్ వరకు ఇసుకపై నిషేధం విధించడం వల్ల రాష్ట్రంలో నిర్మాణరంగం దెబ్బ తింటుందని తన వ్యాసంలో స్పష్టం చేశారు. ఇదే సమయంలో 20లక్షల మంది కూలీలు తమ జీవనోపాధిని కోల్పోతారని కూడా ఆయన వివరిస్తూ ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి






# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 20-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 301 రూ॥ 6.00






# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



శుక్రవారం 20-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 301 రూ॥ 6.00


## తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని, గవర్నర్





న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నూతన సంవత్సరాది ఉగాది సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి.

12లో

## కష్టాలు పరాభవం చెంది.. ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలు కలగాలి : కేసీఆర్



హైదరాబాద్ , నేటిధాత్రి:
రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ పరాభవ నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రైతు నామ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని ఆకాంక్షించారు. రాష్ట్రప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, నష్టాలు, సమస్యలు పరాభవం చెంది, అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలన్నారు. మనిషిలోని చెడు లక్షణాలు పరాభవం చెంది మంచితనం విజయం సాధించాలన్నారు. రాష్ట్రం పునర్వైభవం సంతరించుకొని తెలంగాణతో పాటు దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని కేసీఆర్ ఆకాంక్షించారు.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది వేడుకలు



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ భవన్‌లో శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం 10 గంటలకు భవన్‌లో పూజా కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేతుల మీదుగా ఈ పూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తోపాటు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర సీనియర్ నాయకులు అందరూ పాల్గొన్నారు.



పూజా కార్యక్రమం ముగిసిన వెంటనే పంచాంగ శ్రవణ కార్యక్రమం జరిగింది. పండితులు పంచాంగ పఠనం చేస్తుంటే కేటీఆర్‌తోపాటు ఇతర నాయకులు అందరూ విన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ఉగాది వేడుకలకు సంబంధించిన దృశ్యాలను కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

# తిరుమల శ్రీవారి దర్శనం






ఉగాది పండగ సందర్భంగా కుటుంబ సమేతంగా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న నేటిధాత్రి ఎడిటర్ కట్టా రాఘవేంద్ర రావ్.

తెలుగు నూతన సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తెలుగు ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా కట్టా రాఘవేంద్ర రావ్ కోరుకున్నారు. తెలుగు ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రైతును రాజును చేయడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని చెప్పారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామన్నారు.
దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించడం మనకు గర్వకారణమని తెలిపారు. తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే అని.. అందుకే రూ. 2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశామని సీఎం వెల్లడించారు. రూ. 18 వేల కోట్లు రైతుభరోసా కోసం ఖర్చు చేశామని తెలిపారు. ఈ నెల 22న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నామని చెప్పారు. ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.
ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు హాజరయ్యారు.

## పరాభవం మన దేశానికి కాదు.. దేశద్రోహులకు మాత్రమే: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
జీవితం షడ్రుచుల సమ్మేళనమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఐక్యతతోనే సవాళ్లను జయించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో 'పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు పంచాంగం వినిపించారు. రాష్ట్ర

12లో



## నేడు కాంగ్రెస్ అధికారంలో ఉంది.. రేపు జాగృతి అధికారంలోకి రావచ్చు: కవిత

- సంప్రదాయబద్ధంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు.. పంచాంగ శ్రవణం చేసిన వేద పండితులు
- ఉగాది వేడుకల సందర్భంగా తెలంగాణ జాగృతి ప్రజా బడ్జెట్ 2026 – 27 విడుదల చేసిన కల్వకుంట్ల కవిత
- రూ. 2,15,200 కోట్లతో జాగృతి ప్రజా బడ్జెట్
- ఇక నుంచి ఏటా ఉగాది రోజు జాగృతి ప్రజా బడ్జెట్
- ప్రభుత్వం పెట్టే బడ్జెట్ లో మా బడ్జెట్ ప్రతిపాదనలను తీసుకోవాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, నేటిధాత్రి:
రూ. 2,15,200 కోట్లతో ప్రజాబడ్జెట్ ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల



కవిత ప్రతిపాదించారు. ఉగాది సందర్భంగా తెలంగాణ జాగృతి తరఫున ప్రజా బడ్జెట్ ప్రవేశ పెడుతున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఇక నుంచి ఏటా ఉగాది రోజు జాగృతి తరఫున ప్రజా బడ్జెట్ ఉంటుందన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు

12లో

## కొత్త జైలుకు ముహూర్తం ఫిక్స్




- 22న ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- రూ. 90 కోట్లతో 32 ఎకరాల్లో నిర్మాణం
- 415 మంది ఖైదీల సామర్థ్యం..
- చంచల్‌గూడ తరహాలో హైసెక్యూరిటీ

సిద్దిపేట నేటిధాత్రి:
సిద్దిపేట జిల్లా వాసులు ఎంతో

07లో




## కవితకు న్యూఢిల్లీ హైకోర్టులో ఊరట

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు న్యూఢిల్లీ

07లో

## ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు

### సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన మంత్రి తుమ్మల



హైదరాబాద్,
రాష్ట్రంలో రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో నిర్వహించనున్న 'ప్రజా పాలనలో రైతు ఉత్సవాలకు' హాజరు కలవాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. ఈరోజు(గురువారం) ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి తుమ్మల.. ఉత్సవాల నిర్వహణ, రైతు భోరోసా నిధుల విడుదలపై చర్చించారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19వ తేది నుంచి 22వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు 'ప్రజా పాలనలో రైతు ఉత్సవాలను' ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర

12లో

## 'రైతు బాంధవుడా మళ్లీ మీరే రావాలి'..

### ఇచ్చోడలో కేసీఆర్ చిత్రపటానికి రైతుల పాలాభిషేకం

హైదరాబాద్ , నేటిధాత్రి:
'రైతు బాంధవుడా మళ్లీ మీరే రావాలి' అంటూ ఉగాది పండుగ సందర్భంగా రైతులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా (కే) గ్రామంలో 'కేసీఆర్ సారే కావాలి', 'మళ్లీ కారే రావాలి' అని రాసి ఉన్న పోస్టర్లను రైతులు ప్రదర్శించారు.
కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా లేక, రుణమాఫీ కాక, కరెంట్ సరిగ్గా రాక రైతుల బతుకులు ఆగమయ్యాయని, మళ్లీ కేసీఆర్




వస్తేనే రైతులకు నిజమైన పండుగ అని రైతులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు డిక్లరేషన్ పేరిట మోసం చేసిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో రైతులకు టింగ్ టింగ్ అంటూ పంట పెట్టుబడికి రైతుబంధు వచ్చేదని, కాంగ్రెస్ పాలనలో పథకాలు కాగితాలకే పరిమితమవుతున్నాయని ముక్రా (కే) గ్రామ రైతులు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గాడ్గే మీనాక్షి, మాజీ ఎంపీటీసీ గాడ్గే సుభాష్, విట్టల్, దత్త, వెంకటి, సంతోష్, మారుతి, రావ్ సాబ్, పలువురు మహిళలు పాల్గొన్నారు.






# జర్నలిస్టుల పెన్షన్ పెంపు

## జర్నలిస్టుల సంక్షేమానికి స్టాలిన్ సర్కార్ కీలక ఆదేశాలు

'నేటిధాత్రి" చెన్నై:
మార్చి 13, 2026న, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ రాష్ట్రం లోని జర్నలిస్టుల నెలవారీ పెన్షన్‌ను గణనీయంగా పెంచుతూ ఆదేశాలు జారీ చేశారు.

పెన్షన్ పెంపు ముఖ్యాంశాలు

**జర్నలిస్టుల పెన్షన్ :** పదవీ విరమణ పొందిన జర్నలిస్టుల నెలవారీ పెన్షన్‌ను ?12,000 నుండి ?15,000కు పెంచారు.

**కుటుంబ పెన్షన్ :** మరణించిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు (ఆధారపడిన వారికి) ఇచ్చే కుటుంబ పెన్షన్‌ను ?6,000 నుండి ?7,500కు పెంచారు.

**వైద్యబీమా :** గుర్తింపు కార్డులు (Accredited Identity Cards) కలిగిన జర్నలిస్టులందరినీ 'ముఖ్యమంత్రి సమగ్ర వైద్య బీమా పథకం' పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**గృహవసతి :** కొత్తగా ఏర్పాటు చేసిన ఒక సహకార గృహ నిర్మాణ సంఘం ద్వారా, చెంగల్పట్టు జిల్లాలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించేందుకు చర్యలు చేపడుతున్నారు.

సచివాలయంలో.. ముఖ్యమంత్రి మరియు చెన్నై ప్రెస్ క్లబ్ ప్రతినిధుల మధ్య జరిగిన సమావేశం అనంతరం ఈ నిర్ణయాలు తీసుకున్నారు.


# రిటైర్డ్ జర్నలిస్టులకు పించను సదుపాయం కల్పించాలి






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

- స్వాతంత్ర్యోద్యమానికి, ఆధునిక జర్నలిజానికి మధ్య తరం ఇది
- సైద్ధాంతిక నిబద్ధతే సర్వంగా పనిచేసిన నిస్వార్థ జర్నలిస్టుల తరం ఇది
- నెమ్మదిగా పశ్చిమాద్రికి చేరుతున్న భానుడితో నడుస్తున్న తరం
- పేద, మధ్యతరగతి వారి సమస్యలతో ప్రభుత్వాన్ని మేల్కొల్పిన తరం
- పదునైన అక్షర చురకత్తులతో సామాజిక మార్పుకోసం పోరాటిన వైనం
- "తండ్రి"లా ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపిన తరం
- "బిడ్డలా" వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే








- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు "నేటిధాత్రి" దినపత్రిక విజ్ఞప్తి

**హైదరాబాద్, నేటిధాత్రి:**
స్వాతంత్ర్యోద్యమ కాలంలో తమ సర్వస్వం ఉద్యమం కోసం త్యాగం చేసిన వెలుగులోకి రాని మహానుభావులెందరో! అదేవిధంగా నాటి ఉద్యమానికి ఊపిరిగా నిలిచింది జర్నలిజమే! నాటి తొలితరం కాంగ్రెస్ నాయకుల్లో అత్యధికులు తమ రచనలు, వ్యాసాల ద్వారానే ప్రజల్లో చైతన్యాన్ని ఉద్దీప్తం చేయగలిగారు. కేవలం జర్నలిజం మాత్రమే నాటి 19వ శతాబ్దంలో సతీసహగమనాన్ని రూపుమాపడానికి, 20వ శతాబ్దంలో వితంతు పునర్వివాహాల వంటి సంస్కరణోద్యమాలకు మూల స్తంభంగా నిలిచింది, సమాజాన్ని గెలిపించింది. నాటి స్వాతంత్ర్యోద్యమ త్యాగాల ప్రేరణతో, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతి కాలంనుంచి నేటి ఆధునిక జర్నలిజం పోకడలకు మధ్య "స్ఫూర్తిదాయక జర్నలిజాన్ని" నెరపి సమాజ హితానికి ఒక తరం జర్నలిస్టులు కృషిచేసారనేదానికంటే పో రాటం చేసారని చెప్పడమే సముచితం. "సిద్ధాంతమే" ఈ జర్నలిస్టుల పోరాటానికి స్ఫూర్తి. ఆకలే ఆయుధం, పేదల వెతలను వెలుగులోకి తెచ్చి వారి బతుకులను బాగుచేయడమే లక్ష్యంగా తమ అక్షరాలను చురకత్తులుగా మలచిన గొప్పతరం అది! దళితులు, స్త్రీలు, బలహీనులకోసం వివిధ పంథాలలో పోరాటం చేసి సామాజిక మార్పు అనే "అరుణోదయం కోసం" కృషిచేసిన ని స్వార్థ సైద్ధాంతిక నిబద్ధ జర్నలిజం నెరపిన జర్నలిస్టుల తరం, ఇప్పుడు తన ఒడిలోకి రమ్మని ఆ ప్యాయంగా పిలుస్తున్న "పశ్చిమాద్రి ఆరుణకాంతుల" వైపునకు నిశ్శబ్దంగా పయనిస్తోంది. ఆకలికి అన్నం, వేదనకు ఔషదం ఎట్లాగో... క్షుద్బాధను, వ్యాధుల బాధను, నిత్యజీవితంలో సర్వ సమస్యలకు "సిద్ధాంతమే" ఔషధంగా పనిచేసిన త్యాగమయ స్ఫూర్తిదాయక జర్నలిజం నెరపిన తరం ఇది.

కమ్యూనికేషన్ రంగంలో నేటి వేగం, నేటి సాంకేతికత నాడు లేవు. ఎలక్ట్రానిక్ మీడియా లేని కాలంలో కేవలం ప్రింట్ మీడియా మాత్రమే వుండేది. వార్తను సేకరించి కార్యాలయానికి పంపి అది ప్రచురితమైన తర్వాత, దానికి వచ్చిన సానుకూల స్పందన, సమస్యకు పరిష్కారం లభించిన సంతృప్తే ఎనలేని సంపదగా భావించిన తరం అది. అయితే అప్పటికీ ఇప్పటికీ వ్యవస్థలో కని పించే సారూప్య లక్షణం తమ రక్షణ కోసం పనిచేసే పోలీస్ స్టేషన్ గడప తొక్కడానికి నేటికీ సామాన్యులు భయపడే పరిస్థితి నెలకొనడం! 'పి' అంటే పొలైట్‌నెస్, 'ఓ' అంటే ఒబీడియన్సీ, 'ఎల్'అంటే లాయల్టీ, 'ఐ' అంటే ఇంటిగ్రిటీ, 'సి' అంటే కర్టసీ, 'ఈ' అంటే ఎఫిసియన్సీ అనే నిర్వచనాన్ని అప్పట్లో కొన్ని పోలీస్‌స్టేషన్ల ముందు రాసి వుండేది. రాజకీయ నాయకులు, పలుకుబడి, సంపన్నుల అండ వున్నవారు మాత్రమే పోలీస్‌స్టేషన్ గడపతొక్కే పరిస్థితి నేటికీ కొనసాగుతోంది. విషయమేంటంటే పైన పేర్కొన్న నిర్వచనంలో ఏ ఒక్కటీ సరిగ్గా పాటించని పోలీసుల వద్దకు వెళ్ల డానికి జంకే జనానికి తమ సమస్యలు చెప్పుకోవడానికి అందుబాటులో






వుండేది "జర్నలిస్టు" మాత్రమే. ఒక సామాజిక సమస్యను లేదా సామాన్యులకు జరుగుతున్న అన్యాయాన్ని వెలుగులో కి తేగల ఒకే ఒక సాధకుడు జర్నలిస్టు. నేటి పరిస్థితి మాట ఎట్లా వున్నా నాటి జర్నలిస్టులు సామాన్యులకు, బలహీనులకు అండగా నిలిచి, తన పరిస్థితిని కూడా పట్టించుకోకుండా వారికి న్యాయం జరిగేవరకు పట్టువదలని విక్రమార్కుల మాదిరిగా పనిచేసిన వెలుగులోకి రాని జర్నలిస్టులుఎందరో! ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వుండే ఆధిపత్య ధోరణులను సమర్ధవంతంగా ఎదిరించింది కూడా ఆ తరం జర్నలిస్టులే! అందుకనే అప్పట్లో పోలీసులకు, జర్నలిస్టులకు మధ్య "వైరభక్తి" కొనసాగేది.

సాధారణంగా మిగిలిన డాక్టర్లు, ఉపాధ్యాయులు, సైంటిస్టులు, వ్యాపారులు, ప్రొఫెసర్లు...ఈవి ధంగా రకరకాల వృత్తుల్లో పనిచేసినవారికి ఆర్థిక భద్రత వుండటం వల్ల వారి కుటుంబ సంక్షే మానికి ఎటువంటి ఢోకా వుండదు. అందువల్ల వారిది 'వృత్తిధర్మం'. కానీ జర్నలిస్టులు పాటించేది "సృష్టి ధర్మం". అంటే సకల జీవులు తమ సంతానాన్ని నిస్వార్థంగా పెంచి, అవి స్వయంగా జీవించే స్థాయికి ఎదిగిన తర్వాత తమను వదలి వెళుతున్నప్పుడు తమ ధర్మాన్ని పాటించామన్న ఆనందంతో ఆనంద భాష్పాలు కారుస్తాయి. ఇదే సృష్టిధర్మం అంటే! నానా కష్టాలు పడుతున్న కుటుంబానికి తగిన న్యాయం చేయలేక పోతున్నాన్న తొలిచేస్తున్న బాధను "అక్షరాగ్నిగా" మలచి సమస్యల పరిష్కారం కోసం తాను "నాటిన (రాసిన)అక్షర విత్తనాలు" ప్రచురితమై పరిష్కారం రూపంలో ఫలించినప్పుడు కంటివెంట జలజల రాలిన "ఆనందాశృవులనే" తాగి దప్పిక తీర్చుకున్న స్ఫూర్తిదాయక, సైద్ధాంతిక నిబద్ధత కలిగిన తరం అది. ఇదే సృష్టి ధర్మం!! అటువంటి జర్నలిస్టుల జీవితానికి ఎటువంటి భద్రత లేదు. తగిన వేతనం, సామాజిక భద్రత లేదు. ఇంటికెళితే ని త్యావసరాలకు కూడావెతుక్కునే దుస్థితే. పిల్లల చదువుల, కుటుంబ పోషణకోసం తగిన ఆర్థిక దన్ను వుండేది కాదు. కానీ తాము నమ్ముకున్న సిద్ధాంతం, అక్షర నిబద్ధత వారిలో దైహిక జీవితం పై ఒక గొప్ప విశ్వాసాన్ని కలిగించి ముందుకు నడిపేవి. ఇప్పుడు ఆతరం క్రమంగా కనుమరుగైపోతున్నది. ఆరు దశకాల వయస్సు దాటి, గతంలో తాము సాధించిన విజయాల స్మృతుల ఆనందం ఇస్తున్న బలంతో మాత్రమే జీవిస్తున్న ఆ తరం జర్నలిస్టులను ఆదరించడం ప్రభుత్వం కర్త వ్యం.

తల్లిదండ్రులను సరిగ్గా చూడని సంతానం జీతంలో 10 నుంచి 15 శాతం కోత విధించి, ఆ తల్లిదండ్రులకు అందించాలని ఆలోచించే ప్రభుత్వం, తన బాధ్యతను ఎప్పటికప్పుడు గుర్తుచేసి, అన్నివర్గాల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేసేందుకు ప్రభుత్వానికి ఆయా వర్గాల సమస్యలను తెలిపి, న్యాయంచేసేలా దిక్సూచిలా "తండ్రి బాధ్యతను" పోషించిన నాటి 'వయోవృద్ధ జర్నలిస్టులకు' నేటి ప్రభుత్వం "బిడ్డ" పాత్ర పోషించి ఆదుకోవడం కనీస బాధ్యత.


అటువంటి జర్నలిస్టుల సేవలను మరువకుండా, సామాజిక బాధ్యతగా సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు **వివిధ రాష్ట్రాలు పింఛను రూపంలో నెలవారీగా కొంత మొత్తం చెల్లిస్తున్నాయి కూడా. ఉదాహరణకు అస్సాం (రూ.8వేలు), బిహార్ (రూ.15వేలు), హర్యానా (రూ.10వేలు), ఝార్ఖండ్ (రూ.7500), తమిళనాడు (రూ.12వేలు, జర్నలిస్టు మరణం తర్వాత భార్యకు నెలకు రూ.2వేలు), గోవా (రూ.7500), పుదుచ్చేరి (రూ.6వేలు) చొప్పున పింఛన్లు చెల్లిస్తున్నాయి. మధ్యప్రదేశ్ ప్రభుత్వం "శ్రద్ధానిధి" లేదా "సమ్మాన్ నిధి" పేరుతో రిటైర్డ్ జర్నలిస్టులకు నెలకు రూ.20వేలు గౌరవవేతనంగా చెల్లిస్తోంది. అంతేకాదు 65 సంవత్స రాలు దాటిన జర్నలిస్టులు, వారి భార్యలకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ జర్నలిస్టులు, తమకు గతంలో అమలు చేసిన పింఛను స్కీమ్‌ను తిరిగి అమల్లోకి తీ సుకురావాలని ప్ర భుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజస్థాన్, కేరళ, పంజాబ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు కూడా జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నాయి.**

ఈ విధంగా ఆ యా ప్రభుత్వాలు రిటైర్డ్ జర్నలిస్టులకోసం పింఛను సదుపాయాన్ని కల్పిస్తూ, సంక్షేమా కార్యక్ర మాలను అమలు చేస్తుండగా ఒకప్పుడు జర్నలిస్టుగా పనిచేసి సాధకబాధకాలు తెలిసిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, సమాచార శాఖను నిర్వహిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తెలంగాణ జ ర్నలిస్టులకు పింఛను చెల్లించడానికి తగిన సానుకూల నిర్ణయం తీసుకోవాలి. అన్ని వర్గాలకు సంక్షేమం ఒకవైపు అభివృద్ధి మరోవైపు లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి కొద్దిమంది రిటైర్డ్ జ ర్నలిస్టుల సంక్షేమం కోసం పింఛను సదుపాయం కల్పించడం అసలు భారమే కాదు. దీన్ని తన కనీస బాధ్యతగా గుర్తించాలి.

**ప్రభుత్వం ఏ వర్గాల అభ్యున్నతికోసం కృషిచేస్తున్నదో వారికోసమేఈ జర్నలిస్టులు కూడా పనిచేశారు. వారి కష్టాలు, కన్నీళ్లు, సమస్యలు ప్రభుత్వ దృష్టికి తెచ్చి "కొవ్వొత్తి" మాదిరిగా వెలుగులు పంచి తాము కరిగిపోయారు. సామాజిక సేవారంగమైన 'జర్నలి జంలో' పనిచేసినవారిని పట్టించుకోవడం ప్రభుత్వం వారి సేవలకు ఇచ్చే కనీస గుర్తింపు! తెలంగాణలో "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రభుత్వం మార్చి 6వ తేదీనుంచి ప్రారంభించనుంది. ఈ కార్యక్రమంలో వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు పరిశీలన, గడపగడపకు వెళ్లి సమస్యలను తెలుసుకునే కార్యక్రమం చేపట్టనుంది.**

**ఇందులో భాగంగానే "వయోవృద్ధ పాత్రికేయులు" (రిటైర్డ్ జర్నలిస్టులు) పింఛను చెల్లింపు కూడా సంక్షేమ కార్యక్రమంలో భాగంగా అమలు చేయాలని "నేటిధాత్రి" దినపత్రిక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు విజ్ఞప్తి చేస్తోంది.**

# ఈనెల 21న ఉచిత అయుర్వేద వైద్య శిబిర



**▸▸ఆయుర్వేద స్పెషలిస్ట్ డాక్టర్ విశ్వనాథ్ మహర్షి**

**భూపాలపల్లి, నేటిధాత్రి:**

సింగరేణి సేవా సమితి భూపాలపల్లి ఏరియా ఆద్వర్యంలో డా.విశ్వనాధ మహర్షి, ఆయుర్వేద స్పెషలిస్ట నేతృత్వంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరంను ఈనెల 21 న స్థానిక కృష్ణ కాలనీ లోని సి.ఈ .ఆర్ క్లబ్ నందు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏరియా అధికార ప్రతినిధి ఎస్. శ్యాంసుందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం ఉదయం 10.00 గం.ల నుండి మధ్యాహ్నం 02.00గం.ల వరకు నిర్వహించబడును. (చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులకు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మల బద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈ వైద్య శిభిరము ఉచితముగా నిర్వహించునున్నారు) పూర్తి వివరాలకు వివరములకు డా.విశ్వనాధ మహర్షి, అయుర్వేద స్పెషలిస్టు సెల్ నెం : 9849574706 సంప్రదించగలరని ప్రకటనలో పేర్కొన్నారు.

# చెత్తను సులభంగా వేయడానికి సిమెంట్ రింగులు ఏర్పాటు

**జహీరాబాద్, నేటిధాత్రి:**



కోహీర్ వార్డుల (6) (16) పరిధిలోని చెత్త పారవేసే ప్రదేశాలలో చెత్తను సులభంగా వేయడానికి సిమెంట్ రింగులు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రజలు ఇష్టమొచ్చిన చోట చెత్త పారవేయడం వల్ల, వీధి కుక్కలు ఆ చెత్తలో తిరుగుతూ దానిని రోడ్లపైకి చెదరగొడతాయి. ఈ విషయంపై మున్సిపల్ కార్యాలయానికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేదు. అందువల్ల, ఫిర్దౌస్ సర్వార్ ఈ చెత్త పారవేసే ప్రాంతాలలో తన సొంత నిధులతో పనిని పూర్తి చేశారు. ప్రజలు తమ చెత్తను ఆ గుంతలలో మాత్రమే వేయాలని ఆయన అభ్యర్థించారు.

# తుమ్మనపల్లి గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**▸▸నూతన సర్పంచ్ నాజియా అంజూమ్ షైక్ సోహైల్**



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండల ప్రజలకు బీఆర్ఎస్ తుమ్మనపల్లి గ్రామ నూతన సర్పంచ్ నాజియా అంజూమ్ షైక్ సోహైల్ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాలలో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పర్వదినం అని ఆయన పేర్కొన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ, ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని, అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలని కోరుకున్నారు. రైతన్నలు, సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టి, ప్రజల జీవితాల్లో మరింతగా గుణాత్మక మార్పును తీసుకురావాలని ఆశించారు. ఉగాది పచ్చడి మాదిరి, జీవితంలో షడ్రుచులను ఆస్వాదిస్తూ ప్రతీ సందర్భాన్ని వివేచనతో ఎదుర్కోవడం ద్వారానే మంచి చెడులు అర్థమై జీవితానికి పరిపూర్ణత చేకూరుతుందని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో సాగునీరు తాగునీరు పుష్కలంగా లభించి, సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు.

# రాహుల్ గాంధీ గారిని కలిసి ముఖ్యమంత్రి

**జహీరాబాద్, నేటిధాత్రి:**



రాజ్యసభ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఢిల్లీలో లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మర్యాద పూర్వకంగా కలిసి రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భేటీలో పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ,ఎంపీలు మల్లు రవి , జహీరాబాద్ సురేష్ షెట్కార్,రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో నిరుపేద ఇల్లు దగ్ధం.

**▸▸గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి నిప్పంటించడంతో కాలిపోయిన ఇల్లు.**

**▸▸తీవ్ర గాయాల పాలైన 4 గోమాతలు.**

**భూపాలపల్లి, నేటిధాత్రి:**



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు చల్లూరిపల్లిలో చెలిమేటి లింగయ్య అనే రైతు ఇల్లుకు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో ఇల్లు మొత్తం ఖాళీ బూడిద అయింది.

బాధితులు చెలిమేటి లింగయ్య, సుగుణ దంపతులు కాలిపోయిన తన ఇల్లును



చూసి గొల్లున రోదించారు.

ఈ సందర్భంగా బాధితుడు చెలిమేటి లింగయ్య, సుగుణ దంపతులు మాట్లాడుతూ తాము చల్లూరుపల్లిలో పూర్వం నుండి వ్యవసాయం చేసుకుంటూ నివసిస్తున్నాము. నాకు 20కి పైగా కోళ్ళు, 8 ఆవులు ఉండేవని వాటిని సాదుకుంటూ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామన్నారు. ఉగాది పండుగ కావడంతో బుధవారం రాత్రి మా కొడుకు సంతోష్ తెల్లవారి కొత్త సాలు చేద్దామని తన ఇంటికి పిలవడంతో నేను, నా భార్య సుగుణ తన ఇంట్లో 8 ఆవులను, కోళ్లను కట్టేసి నా కొడుకు సంతోష్ ఇంటికి వెళ్ళాము. ఈ క్రమంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తమ ఇంటికి నిప్పు అంటించడంతో తన ఇల్లు పూర్తిగా కాలిపోయిందని రోదించారు. దీంతో ఇంట్లో కట్టేసిన 8 ఆవులకు గాను 4 ఆవుల కాళ్ళు మంటల్లో పూర్తిగా ఖాళీ నడవలేని స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తాను వర్షాకాలంలో పండించిన 20 బస్తాల వడ్లు, రూ.10 వేల నగదు, 20 కి పైగా కోళ్లు అగ్నిలో దగ్ధమైపోయాయన్నారు. అగ్నిలో కాలిన ఆవులకు వైద్యం చేపించాలంటే సుమారు రూ.50 వేలకు పైగా ఖర్చవుతుందని, తినడానికి ఉంచుకున్న బియ్యం, వడ్లు, బట్టలు, పూర్తిగా అగ్నిలో కాలిపోయి సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రోదించారు. తినడానికి కూడా తమకు ఇప్పుడు తిండి లేదని, ప్రభుత్వం తమ బాధను పట్టించుకోని తమను ఆదుకోవాలని కోరారు. విషయం తెలుసుకున్న 12వ వార్డు కౌన్సిలర్ బొంతల సతీష్ కుమార్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కాలిపోయిన ఇంటిని పరిశీలించారు. అనంతరం బాధితులకు భరోసానిచ్చి మీడియాతో మాట్లాడుతూ చెలిమేటి లింగయ్య అనే నిరుపేదకు చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోయి రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి నిరుపేద చెలిమిటి లింగయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు అందించాలని కోరారు. అదేవిధంగా తక్షణ సహాయం కింద ప్రభుత్వ అధికారులు చెలిమిటి లింగయ్యకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని కోరారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న 25 వ వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ జకీర్

**▸▸తాగునీటి బోర్ ప్రారంభించిన కౌన్సిలర్ కు ఘనంగా సన్మానించిన కాలనీ వాసులు**

**జహీరాబాద్, నేటిధాత్రి:**




జహీరాబాద్: గత నెలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వార్డులో ప్రచారం చేస్తూ ఎన్నికల్లో విజయం సాదించగానే బస్తీలో ఉన్న తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని 25 వ వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ జకీర్ నిలబెట్టుకున్నారు. సంగారెడ్డి జిల్లా



శాసనసభ పరిది పట్టణంలోని 25 వ వార్డులోని బాగారెడ్డి నగర్ కాలనీ నీటి సమస్యకు పరిష్కరం కోసం తన సొంత ఖర్చులతో బోర్ డ్రిల్ చేయించి బుధవారం నాడు మున్సిపల్ జహీరాబాద్ ద్వారా వెూటార్ ను బిగించిన అనంతరం టెంకాయకొట్టి కౌన్సిలర్ మొహమ్మద్ జకీర్ ప్రారంభించారు. బస్తీవాసులు శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్ గా గెలిచిన వెంటనే వార్డ్ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను గుర్తించి తన సొంత ఖర్చులతో బోర్ వేయించడం జరిగిందని, కాలని ప్రజలకు రాబోయే రోజుల్లో ఐదు సంవత్సరాల వరకు 25 వ నెంబర్ వార్డ్ అభివృద్ధి చేసి మున్సిపాలిటీలోనే ఆదర్శ వార్డ్ గా తీర్చిదిద్దుతానని వార్డ్ కౌన్సిలర్ జాకీర్ బాయ్ తెలిపారు. ఈ వేసవికాలంలో నేటి, విద్యుత్ సమస్యగాని మురికి కాల్వలు కానీ సిసి రోడ్స్ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సాక్షి దినపత్రిక జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ డివిజన్ రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు గడ్డమీది విజేందర్ రెడ్డి, మల్లన్న, గోపాల్, పాండు, జోయబ్, మొహమ్మద్ నాయిమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు సహాయంతో సొంతగడ్డకు చేరిన శ్వేత పార్థివదేహం

**హన్మకొండ, నేటిధాత్రి:**





హన్మకొండ వికాస్ నగర్ నివాసి, ఎన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కే.లక్మారెడ్డి–వెంకటలక్మీ దంపతుల కుమార్తె శ్వేత ఇటీవల అమెరికాలో అకాల మరణం చెందారు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె ఆ తర్వాత భర్త సురేష్ రెడ్డి,ఇద్దరు పిల్లలతో కలిసి కాలిఫోర్నియాలో నివసిస్తున్నారు. భార్యాభర్తలందరు కూడా సాఫ్ట్వేర్ ఉద్యోగులు, శ్వేత గుండెపోటుకు గురై ఈనెల 8వతేదీన అకాల మృత్యువునకు



లోనయ్యారు. ఆమె పార్థివదేహాన్ని సొంతగడ్డకు రప్పించేందుకు గాను వారి సమీప బంధువు కృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహాయాన్ని కోరారు. ఆ సమయాన పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీ రవిచంద్ర వెంటనే స్పందించి విషయాన్ని హోం మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి అమెరికాలోని భారత రాయబారి కార్యాలయ అధికారులను ఆదేశించడంతో శ్వేత మృతదేహం హన్మకొండ ఏన్జీవో కాలనీ రోడ్డులో ఉన్న నివాసానికి చేరింది,ఆమె అంతిమ సంస్కారం పద్మాక్షిగుట్ట సమీపాన ఉన్న శ్మశాన వాటికలో బుధవారం మధ్యాహ్నం జరిగింది.

# మహబూబాబాద్‌లో చెట్ల తొలగింపులో అవకతవకలు..

**▸▸ప్రభుత్వానికి భారీ నష్టం**

**మహబూబాబాద్, నేటిధాత్రి:**




కురవి నుంచి ఖమ్మం వెళ్లే హైవే రోడ్ నం. 365/ఏ విస్తరణ పనుల నేపథ్యంలో జరుగుతున్న చెట్ల తొలగింపులో తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలువెల్లువెత్తుతున్నాయి. రహదారిఇరువైపుల తొలగించిన విలువైన చెట్లను 'ఫ్యూయల్ వుడ్'గా చూపిస్తూ తక్కువ ధరకు అంచనా వేసి అక్రమ లాభాల దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

స్థానికుల సమాచారం ప్రకారం, ఈ చెట్ల అసలు విలువను తగ్గించి చూపడం వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయ నష్టం కలిగే అవకాశముందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం లేదా ఇతర ప్రభావాలు ఉన్నాయా అన్నదానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ ఘటనపై నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా మరియు అటవీ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, తొలగించిన చెట్లకు పునఃమూల్యాంకనం చేపట్టి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. నిపుణులు హెచ్చరిస్తున్నదేమిటంటే, ఇటువంటి అవకతవకలు కొనసాగితే ప్రభుత్వ ఆదాయానికి గణనీయమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని. అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా అన్నది వేచిచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# నేడే ఉగాది చేయాల్సిన పనులు ఇవే!




**డెస్క్, నేటిధాత్రి:** తెలుగు నూతన సంవత్సరం 'శ్రీ పరాభవ' నామ సంవత్సరం నేడు(గురువారం) ప్రారంభం కానుంది. ఉగాది పర్వదినాన సూర్యోదయానికి ముందే నువ్వుల నూనె రాసుకుని స్నానం చేయాలి. ఇంటికి మామిడి తోరణాలు కట్టాలి. కొత్త బట్టలు ధరించి ఇష్టదైవాన్ని పూజించాలి. అనంతరం ఉగాది పచ్చడిని ఆస్వాదించాలి. పంచాంగ శ్రవణం ద్వారా రాశిఫలాలు తెలుసుకోవడం ఆనవాయితీ. దానధర్మాలు చేయడం వల్ల ఈ ఏడాది అంతా శుభం జరుగుతుందని భక్తుల నమ్మకం.

# కొత్త డీజీపీ రేసు.. ముగ్గురు ఐపీఎస్‌లతో యూపీఎస్సీ లిస్ట్ ఫైనల్



**డెస్క్, నేటిధాత్రి:** తెలంగాణకు కొత్త డీజీపీ రానున్నారు. ఈ మేరకు డీజీపీ నియామకానికి సంబంధించి సీనియర్ అధికారులతో లిస్ట్‌ను రాష్ట్ర ప్రభుత్వం యూపీఎస్సీకి పంపించగా.. అందులో ముగ్గురి పేర్లతో లిస్ట్ ఫైనల్ చేసి రాష్ట్ర సర్కారుకు పంపించింది. ఇందులో సీవీ ఆనంద్(1991 బ్యాచ్), 1994 బ్యాచ్‌కు చెందిన ఐబీ స్పెషల్ డైరెక్టర్ (కేంద్ర సర్వీసులు) ఆప్టే వినాయక్ ప్రభాకర్ పేర్లు ఉన్నాయి. వీరితోపాటు తెలంగాణ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యా మిశ్రా పేరును కూడా ఫైనల్ చేశారు.

# ఏప్రిల్ 10లోపు ఇంటర్ ఫలితాలు



**తెలంగాణ, నేటిధాత్రి:** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు ఏప్రిల్ 10లోపు వెల్లడికానున్నాయి. వీలైతే ఏప్రిల్ 6న విడుదల చేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది. జూన్ 1 నుంచి జూనియర్ కళాశాలలు పునఃప్రారంభం కానున్నందున ఫెయిలైన విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించి.. మే 31 నాటికి వాటి ఫలితాలు ఇవ్వాలని కూడా నిర్దేశించుకుంది. ఈ నెల 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మూల్యాంకనం ముమ్మరంగా సాగుతోంది. ఈసారి స్పాట్ కేంద్రాల సమయం కూడా రెండు గంటలు పెంచారు.

# టీజీఎస్ఆర్టీసీకి మరో 200 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

**డెస్క్, నేటిధాత్రి:**



తెలంగాణలో ఆర్టీసీ ప్రయాణికులకు భారీ శుభవార్త అందింది. త్వరలో రద్దీ కష్టాలు తీరిపోనున్నాయి. పీఎం ఈ–డ్రైవ్ పథకం కింద టీజీఎస్ఆర్టీసీకి కేంద్ర ప్రభుత్వం మరో 200 కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్ని కేటాయించింది. ఈ బస్సుల్ని త్వరగా ఆర్టీసీకి సరఫరా చేసే సంస్థను ఎంపిక చేసేందుకు టెండర్ల ప్రక్రియను సైతం ప్రారంభించింది. ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులను గ్రేటర్ హైదరాబాద్ నగరంలో నడపనున్నారు. ఈ బస్సులను తయారీ సంస్థల నుంచి ఆర్టీసీ అద్దె పద్ధతిలో తీసుకుంటుందని అధికారులు చెప్పారు.


# అలర్ట్.. నేడు తెలంగాణలోని ఈ జిల్లాల్లో వర్షాలు




**డెస్క్, నేటిధాత్రి:** తెలంగాణకు హైదరాబాద్ వాతావరణశాఖ మరోసారి వర్షం హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ తెలంగాణలోని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు అలర్ట్ జారీ చేశారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఇక మిగిలిన జిల్లాల్లో నేడు సాధారణ వాతావరణం ఉంటుందని చెప్పారు.











# చరిత్ర తెలియదు ..చారిత్రక విశేషాలు తెలియవు






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



- దేశ చరిత్రకు మూలాలు తెలియవు.
- చారిత్రక ఆనవాళ్ల మీద అవగాహన వుండదు.
- చారిత్రక సత్యాలు తెలిసిన వాళ్లు కరువౌతున్నారు.
- విద్యావంతులు వస్తున్నారు..విద్యాభివృద్ధికి తోడ్పడదం లేదు.
- ప్రపంచ వారసత్వం మీద అవగాహన వుండదు.
- సమాజం గురించి తెలియదు.
- సామాజిక పరిస్థితులు అర్థం కావు.
- సామాజిక శాస్త్రం చదివిన వాళ్లు కాదు.
- సమాజ శాస్త్రం గురించి అవగాహన కూడా చాలా మందిలో లేదు.
- ప్రజా సమస్యలను అధ్యయనం చేయరు.
- పొలిటికల్ సైన్స్ చదివిన వారు కరువు.
- రాజకీయం కూడా ఒక శాస్త్రమనే సత్యం కూడా తెలియదు.
- ప్రపంచ గతిని మార్చిన మేధావుల గురించి తెలియదు.
- ఉద్యమాల గురించి తెలియదు.
- ఉద్యమ స్పూర్తితో రాజకీయాలు చేయడం లేదు.
- పాలనా పరమైన అంశాలు అర్థం చేసుకోరు.
- దేశ రాజకీయాలను ఏలే వారికి నైసర్గిక స్వరూపాలు తెలియవు.
- రాష్ట్ర రాజకీయాలు చేసే వారికి భౌగోళిక పరిస్థితులు తెలియవు.
- పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ గురించి అసలే తెలియదు.
- ప్రజల అవసరాలు, అవస్థలు కళ్లారా చూడరు.
- కులాల కుంపట్లు తెలుసు..ఎన్నికలలో గెలిచేందుకు ఓట్లు కొనడం తెలుసు.




# ఇవేనా రాజకీయాలు.. వీళ్లేనా మన నాయకులు!



- మత రాజకీయాలు తెలుసు..మత ప్రాతిపదికన పోలరైజేషన్ తెలుసు.
- మెజారిటీ ప్రజల ఓట్లు ఎలా సాధించుకోవాలో తెలుసు.
- మైనారిటీ ఓట్లను ఎలా పొందాలో తెలుసు.
- ఇదే నా రాజకీయం..అన్ని పార్టీలదీ అదే తీరు..
- గెలుపు గుర్రాలుంటే చాలు.
- రాజకీయాలంటే పురాణాలు కాదు.
- పురాణాల పునాదుల మీద రాజకీయాలు ఎల్ల కాలం సాగవు.
- వేదాలు, ఉపనిషత్తులు అంటారు..వాటికి అర్థం కూడా తెలియదు.
- ఒక్కడికీ ఒక్క పద్యం తెలియదు.
- ఆఖరుకు జాతీయ గీతం జనగనమన కంఠస్థం రాదు.
- జాతీయ గేయం వందే మాతరం గుక్క తిప్పుకోకుండా చదవలేదు.
- మాటలు చెప్పి మోసం చేస్తున్నారు.


## దేశానికి వున్న గౌరవాన్ని దిగజార్చుతున్నారు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాను రాను రాజకీయాలు ఎటు పోతున్నాయి. రాజకీయాలలోకి ఎటు వంటి నాయకులు చేరుతున్నారు. రాజకీయాలను ఎటు వైపు తీసుకెళ్తున్నారు. పార్టీలు ఏవైనా సరే గొర్రెల మందలా, ఒక దానికి వెనుక మరొకటి వెళ్తోంది. ఆదర్శవంతమైన రాజకీయాలు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. రాజకీయాలు అందరూ చేస్తామంటున్నారు. రాజకీయాలంటే అంత అలుసైపోయిందా? రాజకీయమంటే వ్యాపారమనుకంటున్నారా? ప్రజా ప్రతినిది అంటే పెత్తనం చేయడం అనుకుంటున్నారా? అసలు ఈ తరం నాయకులు ఏమనుకుంటున్నారు? పార్టీలు రాజకీయాలను ఎలా వాడుకుంటున్నాయి? అధికారంలోకి వస్తే చాలనుకుంటున్నాయి. అడ్డమైన మాటలు చెబుతున్నాయి. అదికారంలో వున్న వాళ్లు ప్రతిపక్షాలను, ప్రతిపక్షాలు పాలక పక్షాలను నిత్యం తిట్టుకుంటూ, కొట్టుకుంటూ కాలం గడిపేస్తున్నాయి. ఐదేళ్ల తర్వాత మళ్లీ కొత్త ముసుగేసుకొని వస్తున్నాయి. పథకాలంటారు? సంక్షేమం అంటారు. ఎన్నికల ముందు హామీలు గుప్పిస్తుంటారు. అయినవి, కానివి అన్నీ చెబుతుంటారు. నోటికి ఏది వస్తే అది చెబుతుంటారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు ప్రజలు దేవుళ్లుగా కనిపిస్తారు. గెలిచిన తర్వాత ఇచ్చిన హామీల గురించి అడిగితే దెయ్యాలుగా కనిపిస్తారు? శత్రువులుగా కనిపిస్తారు? ఓట్లు అడిగినప్పుడు మాత్రం ప్రజలు ఎంతో గొప్ప వాళ్లు. విజ్ఞులు. వివేకవంతులు. అసలు రాజకీయం అనే పదానికి చరిత్రలో ఎంతటి స్ధానం వుందో తెలియదు. కాని రాజకీయాలు చేయానుకుంటారు. నాయకులు కావాలనుకుంటారు? అసెంబ్లీలో కూర్చొని అధ్యక్షా! అనాలనుకుంటారు. కుదిరితే కాలం కలిసొస్తే మంత్రి కావాలనుకుంటారు. బుగ్గ కారులో తిరగాలనుకుంటారు. జిల్లాలో చక్రం తిప్పాలనుకుంటారు. రాజకీయాలను గుప్పిట్లో పెట్టుకోవాలనుకుంటారు. ఈ ఐదేళ్లలోనే సిఎం. కూడా అయిపోతే బాగుండనుకుంటారు. తాను బతికున్నంత కాలం పదవిలో వుండాలనుకుంటారు. ఇదీ నేటి తరం రాజకీయనాయకుల ఆలోచనలు. కాని అసలు రాజకీయాలను అర్ధం చేసుకున్నామా? రాజకీయాలకు అసలైన మూల సూత్రమేమిటి? ఒక నాయకుడికి వుండాల్సిన లక్షణం ఏమిటి? అనేది ఏ నాయకుడు ఆలోచించుకోవడం లేదు. కనీసం తెలుసుకోవాలనుకోవడం లేదు. దేశ చరిత్ర తెలియదు. దేశ రాజకీయ ముఖ చిత్రం తెలియదు. చారిత్రక విశేషాలు తెలియదు. చారిత్రాత్మక అంశాలు తెలియవు. దేశ చరిత్రకున్న మూలాలు తెలియవు. ఒక నాయకుడికి ఇవన్నీ తెలియాల్సిన అవసరం వుందా? అనే ప్రశ్న కూడా ఉత్పన్నం కావొచ్చు. కాని ఈ తరం నాయకులు అవసరం. ఎందుకంటే మన దేశ విస్తీర్ణం, బౌగోళిక అంశాలపై నాయకులకు ఖచ్చితమైన అవగాహన వుండాలి. అప్పుడే దేశ రాజకీయాలలో సంపూర్ణమైన మార్పులు వస్తాయి. ఎందుకంటే ఒకప్పుడు ఆదర్శవంతమైన రాజకీయాలు చేసిన నాయకులే ఎక్కువగా వుండేవారు. వారిలో ఉన్నత విద్యావంతులు, దేశ రాజకీయాలపై అవగాహన వున్న వాళ్లు మాత్రమే ఎన్నికౌతూ వచ్చేవారు. కాని ఇప్పుడు పార్టీల బలం, బలగం, అర్ధబలం, అంగబలం వుంటే చాలు నాయకులౌతున్నారు. గతంలో ఎలాంటి నాయకుడైనా సమాజం గురించి ఆలోచించేవారు. తన నియోజకవర్గం అభివృద్ధి గురించి ఎక్కువ సమయం వెచ్చించేవారు. ఇప్పుడున్న నాయకులు ప్రజా సేవకన్నా, వ్యాపారాలపై దృష్టిపెడుతున్నారు. ప్రజలను గాలికి వదిలేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే వచ్చే ఎన్నికల్లో గెలవాలంటే సంపాదించుకోవద్దా? అని నేరుగానే సమాధానం చెబుతున్నారు. రాజకీయాలు చేయాలనుకునేవారికి మన దేశమమే కాదు, అంతర్జాతీయ రాజకీయాలు కూడా తెలియాలి. తెలుసుకోవాలి. ప్రపంచం ఎలా ముందుకు వెళ్తోంది. మనం ఎక్కడ వెనుకబడి వున్నామన్నది కూడా అధ్యయనం చేయాలి. దేశ విదేశాలలో జరుగుతున్న అభివృద్ధి మీద అవగాహన పెంచుకోవాలి. పారిశ్రామిక ప్రగతిని అంచనా వేయాలి. మన దేశ ఆర్ధిక పురోగతి కోసం ఎలా ముందుకు వెళ్లాలి. అనే అంశాలపై సంపూర్ణమైన జ్ఞానం నాయకులకు కావాలి. ప్రపంచం కుగ్రామమైపోయింది. ఇంటర్ నెట్ చేతిలో వుంది. ప్రపంచమంతా అరచేతిలోకి వచ్చేసింది. నాయకులకు సమాజం మీద పూర్తి అవగాహన కావాలి. సామాజిక శాస్త్రం చదివి వుండాలి. ఒకప్పుడు టెక్నికల్ విద్య అందుబాటులో లేకపోవడం పెద్ద లోటుగా వుండేది. ఇప్పుడు సోషల్ ఇంజనీరింగ్ తెలియకపోవడంతో తీరని నష్టం జరుగుతోంది. గతంలో ప్రతి యూనివర్సిటీలోనూ చరిత్ర, సోషియాలజీ, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్ధులు ఎక్కువగా చదువుకునేవారు. అందుకే ఆ రోజుల్లో ప్రజా ఉద్యమాలు ఎక్కువగా వచ్చేవి. ఇప్పుడు పదో తరగతి వరకు కూడా భూగోళం, చరిత్ర, అర్ధశాస్త్రం, పౌరశాస్త్రం వుంటున్నాయి. కాని అవి మార్కుల కోసం మాత్రమే చదువుతున్నారు. ఎక్కువగా లెక్కలు, సైన్స్ మాత్రమే అభ్యసిస్తున్నారు. మిగతా సబ్జెక్టులను వదిలేస్తున్నారు. ముఖ్యంగా కార్పొరేట్ విద్య వ్యాపారమైపోవడంతో, ఈ సబ్జెక్టులు విద్యార్ధులకు దూరమౌతున్నాయి. ఇప్పటి విద్యార్ధులకు రాజకీయాలు అంటే నాయకులు, పాలకులు, ప్రతిపక్షాలు అనే మాట తప్ప మరొకటి తెలియదు. మన ఓట్లేసి గెలిపిస్తున్న ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారన్న ఆలోచన కూడా ఈ తరానికి అవసరం లేకుండాపోతోంది. అదేదో సినిమాలో చెప్పినట్లు తిన్నామ, పడుకున్నామా, తెల్లారిందా? అన్నట్లు లక్షలు ఖర్చు పెట్టి చదువుకున్నామా? ఉద్యోగం వచ్చిందా? జీవితంలో స్ధిరపడిపోయామా? అన్నదే ఆలోచిస్తున్నారు. స్కిల్ అనే పదం రాజ్యమేలుతోంది. నైతికత అనేది దూరమైపోయింది. దాంతో దేశంలోనే కాదు, విదేశాలలో చదువులు, ఉద్యోగాలు చేస్తున్నారు. దేశాన్ని మర్చిపోతున్నారు. తల్లిదండ్రులనే కాదనుకుంటున్నారు. ఇలాంటి రోజుల్లో ఖచ్చితంగా నాయకులకు సమాజ శాస్త్రం తెలియాలి. కుటుంబ వ్యవస్ధలు నిర్వీర్యం కాకుండా చూడాలి. ఉన్నత లక్ష్యాలున్న సమజాన్ని తీర్చిదిద్దే బాధ్యత నాయకులే తీసుకోవాలి. సమాజ శాస్త్రం గురించి తెలియని నాయకులకు ప్రజా సమస్యలు కూడా తెలియవు. పట్టవు. ఇవన్నీ తెలియాలంటే అసలైన రాజకీయ మూల సిద్దాంతాలను తెలియజేసే పొలిటికల్ సైన్స్ అనే




పదమే చాలా మంది రాజకీయ నాయకులకు తెలియదు. పొలిటికల్ అనే పదం ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు. సోషియో ఎకనామిక్స్ అంటే ఏమిటో అవగాహన లేదు. పొలిటీ అంటే అర్ధంకూడా ఎవరికీ తెలియకుండాపోతోంది. రాజకీయం కూడా ఒక శాస్త్రమన్నది తెలియని నాయకులు రాజకీయాలు చేస్తున్నారు. ప్రజలను పాలిస్తున్నారు. చిరిత్రలో సోక్రటీస్ దగ్గర నుంచి ఎంత మంది రాజకీయ విజ్ఞానవంతులున్నారో తెలియదు. రూసో అనే రాజనీతిజ్ఞుడు కొన్ని వందల సంవత్సరాల క్రితమే మనిషి బానిస సంకెళ్లలో వున్నాడని ఎందుకన్నాడు? అనేది తెలియదు. మాకియా వెల్లి లాంటి రాజనీతిజ్ఞుడు రాజకీయాలు, నాయకులకు గురించి ఏం చెప్పారన్నది ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. అరిస్టాటిల్ ఏమని చెప్పాడు. ఆడమ్ స్మిత్ ఏమని చెప్పారు తెలుసుకోవాలి. ఆఖరుకు మన ఆమర్త సేన్ మన దేశ ఆర్ధిక వ్యవస్ధ గురించి ఏం చెప్పారన్నది ఎంత మందికి తెలుసు. మన దేశ మొదటి ఆర్ధిక శాఖ మంత్రి ఎవరికి తెలుసు. పంచ వర్ష ప్రణాళికల రూపకర్త మహలోనుబిస్ గురించి ఎంత మంది నాయకులు తెలుసుకున్నారు. ఇవేవీ తెలియదు. కాని నాయకులమౌతాం. గెలుస్తాం. పాలిస్తాం..ఇదేనా రాజకీయం అంటే ఇదేనా? రాజకీయాలంటే చెప్పడానికి పురాణాలు కాదు. రాజకీయమంటే వర్తమానం. ప్రజల సమస్యలు తెలుసుకోవడం మర్చిపోతున్నారు. కులం, మతం అంటున్నారు. మెజార్టీ ఓట్ల గురించి లెక్కలేసుకుంటారు. మైనార్టీ ఓట్లు ఎటు వైపు అని మాట్లాడుకుంటారు. అంతే తప్ప వారి అభ్యున్నతి ఇన్ని సంవత్సరాలైనా ఎందుకు మారడం లేదని ఆలోచించరు. ఇంత పెద్ద మన ప్రజాస్వామ్య వ్యవస్థలో, ప్రపంచానికే ఆదర్శవంతమైన ప్రజాస్వామ్య దేశంలో మన జాతీయ గీతం కంతస్తంగా వచ్చే నాయకులు ఎంత మంది? వారికి ఆ గీతంలో వున్న అర్థం, పరమార్థం ఎంత మంది నాయకులకు తెలుసు. మన జాతీయ గేయం వందేమాతరం చూడకుండా చదవగలిగే వాళ్లు ఎంత మంది? అసలు వీటిలో జాతీయ గీతం, జాతీయ గేయం ఏదో చెప్పలేరు. మన జాతీయ జెండా ఎంత పొడవు విస్తీర్ణంలో వుండాలో తెలియదు. నిజం చెప్పాలంటే రాజకీయ నాయకులు ఏదీ తెలియడం లేదు. కాని నాయకులౌతున్నారు. మనల్ని పాలిస్తున్నారు. ఇదీ మన దౌర్భాగ్యం. అంతే...!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి






# ఉగాది కానుకగా విద్యాదానం..

## సేవలను విస్తరించనున్నట్లు చిరంజీవి ప్రకటన



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన సేవా గుణాన్ని చాటుకున్నారు. ఇప్పటికే బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవా కార్యక్రమాలతో వేలాది మందికి అండగా నిలుస్తున్న ఆయన, ఈ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పారు. భవిష్యత్తులో విద్యాదానంపై దృష్టి సారించనున్నట్లు ప్రకటించారు. ఉగాది సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న చిరంజీవి తన సేవా ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రక్తం కొరత వల్ల ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు తనను కదిలించాయని, అందుకే 1998లో బ్లడ్ బ్యాంక్‌ను స్థాపించి అభిమానులను రక్తదానానికి ప్రేరేపించానని తెలిపారు. అదే సమయంలో ఐ బ్యాంక్ సేవలను కూడా ప్రారంభించి అత్యవసర సమయంలో ప్రాణదాతగా నిలిచేలా వ్యవస్థను తీర్చిదిద్దినట్లు చెప్పారు.

అయితే తన సేవలను అక్కడితో ఆపాలని ఎప్పుడూ అనుకోలేదని, ఇప్పుడు విద్యా రంగంలో సేవలు అందించే దిశగా అడుగులు వేయాలని భావిస్తున్నానని వెల్లడించారు. ప్రముఖ నటుడు సూర్య స్థాపించిన అగరం ఫౌండేషన్ స్ఫూర్తిగా తీసుకొని, పేదలకు ఉచిత విద్య అందించే కార్యక్రమాన్ని ప్రారంభించాలనుకుంటున్నట్లు తెలిపారు. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, ఎక్కడైతే విద్య అవసరం ఉంటుందో అక్కడ సహాయం అందించేలా కృషి చేస్తాను అని చిరంజీవి స్పష్టం చేశారు. త్వరలోనే ఈ విద్యా పథకానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పటికే చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ సేవలతో పాటు పేదలకు వైద్య సహాయం, ఆర్థిక సాయం అందిస్తున్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్ల పంపిణీ, వైద్య సహాయంతో కూడా ఎంతోమందికి అండగా నిలిచారు.

ఈ సేవా కార్యక్రమాలను ప్రస్తుతం ఆయన కుమారుడు రామ్ చరణ్ పర్యవేక్షిస్తున్నారు. ట్రస్ట్ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించారు. మొత్తానికి, సినిమాలతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే చిరంజీవి మరోసారి తన గొప్ప మనసును చాటుకోవడంతో అభిమానులు, నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# పవన్ కళ్యాణ్.. ఉస్తాద్ భగత్ సింగ్

# మూవీ రివ్యూ




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి కాకముందు మొదలెట్టిన సినిమాల్లో చివరిదైన ఉస్తాద్ భగత్ సింగ్ ఉగాది కానుకగా విడుదలైంది. దీనికి ముందు వచ్చిన 'హరిహర వీరమల్లు, ఓజీ' చిత్రాలు రెండు భిన్నమైన జానర్స్ కు చెందినవి కాగా తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'లో ఈ రెండు సినిమాల ఛాయలూ కనిపిస్తున్నాయి. 'హరి హర వీరమల్లు'లోని హిందుత్వాన్ని, 'ఓజీ'లో యాక్షన్ ను మిక్స్ చేసి దర్శకుడు హరీశ్ శంకర్ 'ఉస్తాద్ భగత్ సింగ్'ను రూపొందించిన భావన కలుగుతోంది. శ్రీలీల , రాశీ ఖన్నా హీరోయిన్లుగా రూపుదిద్దుకున్న 'ఉస్తాద్..' ఎలా ఉందో చూద్దాం.

దాదాపు 14 సంవత్సరాల క్రితం పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్ లో 'గబ్బర్ సింగ్' వచ్చింది. మళ్ళీ ఇంతకాలానికి వీరిద్దరి కాంబో సెట్ అయ్యింది. అందులో పొగరుబోతు పోలీస్‌గా నటించిన పవన్ ఇందులోనూ అలాంటి పాత్రే చేశాడు. అయితే ఇది ఓ తండా నుండి నగరానికి వచ్చిన పోలీస్ కథ. పిల్లలు పనికి కాదు బడికి వెళ్ళాలని కోరుకుంటాడు ఉత్తమ ఉపాధ్యాయుడైన చంద్రశేఖరరావు (కె.ఎస్. రవికుమార్). అన్యాయాన్ని సహించని గూడెం పిల్లాడు ఉస్తాద్ భగత్ సింగ్‌ను ఆయనే చేరదీసి, సరైన మార్గంలో పెడతాడు. చదువు చెప్పిస్తాడు.

అప్పటి సీ.ఎం. కోరిక మేరకు రాజకీయాల్లోకి వచ్చిన చంద్రశేఖరరావు ఆ తర్వాత సీఎం అవుతాడు. ఆయన శిష్యుడైన భగత్ సింగ్ ఎ.సి.పి. అవుతాడు. అయితే సీఎం కుర్చీపై కన్నేసిన చదలమర్రి నల్ల నాగప్ప (పార్తీబన్) ఎలాగైనా ఆ పదవిని చేపట్టాలని చూస్తాడు. ముఖ్యమంత్రి మీద హత్యాయత్నానికి ఒడిగడతాడు. ఆపద్ధర్మ ముఖ్యమంత్రిని ఏకంగా చంపేస్తాడు. చివరకు తాను సీఎం అవుతాడు. అయితే ఈ క్రమంలో అతను దేశ వ్యతిరేక శక్తులతో, టెర్రరిస్టులతోనూ చేతులు కలుపుతాడు. పదవి పిచ్చి పట్టిన నల్ల నాగప్ప మదాన్ని ఉస్తాద్ ఎలా అణిచాడు? తన గురువు చంద్రశేఖర్‌ను తిరిగి సీఎం పీఠం మీద ఎలా కూర్చో పెట్టాడు అనేది సినిమా కథ.

నిజం చెప్పాలంటే రెండున్నర గంటల పాటు పవన్ కళ్యాణ్‌ను తెర మీద చూపించిన శ్రద్ధ వేరే దేనిమీద దర్శకుడు హరీశ్ శంకర్ చూపించలేదు. ముందు అనుకున్న కథ వేరని, ఆ తర్వాత కథ మారిందని చెప్పాడు హరీశ్ శంకర్. నిజానికి రెండోసారి చిత్ర బృందం అసలు కథే రాసుకున్నట్టు కనిపించలేదు. సమయానుకూలంగా సన్నివేశాలను రాసుకుని, సమయం దొరికినప్పుడు చిత్రీకరణ జరిపి సినిమా ముగించినట్లుంది. దాంతో ప్రథమార్థంలో ఓ హీరోయిన్, ద్వితీయార్థంలో మరో హీరోయిన్ తెర మీద కొచ్చారు. సినిమాటోగ్రాఫర్స్ కూడా ఇద్దరు పనిచేశారు. అలానే సంగీత దర్శకులూనూ! ఈ సినిమాలో స్వరాలను దేవిశ్రీ ప్రసాద్ సమకూర్చగా, తమన్ నేపథ్య సంగీతం అందించాడు.

తనను తీర్చిదిద్దిన సీఎంను రక్షించడం కోసం ఓ పోలీస్ అధికారి ఏం చేశాడు? ఎలాంటి మూల్యం చెల్లించాడనేదే ఇందులో కోర్ పాయింట్. ఇంత బలహీనమైన, అతి సాధారణమైన కథకు ఉగ్రవాదం, జాతీయవాదాన్ని జత చేసి హరీశ్ శంకర్ ఇటు హిందుత్వ వాదులను, అటు పవన్ కళ్యాణ్ అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. అయితే అది ఉడికీ ఉడకని కిచిడీగా మారింది. ప్రతి సన్నివేశాన్ని కలర్ ఫుల్ గా, జోష్ తో నింపే ప్రయత్నం దర్శకుడు చేశాడు. కానీ అది ప్రేక్షకుల హృదయాన్ని తాకలేకపోయింది. సినిమా అలా సాగుతూ... పోతుందంతే! అయితే సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ హరీశ్ శంకర్ తనదైన పంచ్ డైలాగ్స్ తో ఆకట్టుకున్నాడు.

అలానే పాత పాటలతో అక్కడక్కడా మెరుపులు మెరిపించాడు. ప్రథమార్థంలో వచ్చే రాశీఖన్నా పాట, ద్వితీయార్థంలో వచ్చే 'దేఖ్ లేంగే సాలా' సాంగ్స్ బాగానే ఉన్నాయి. కానీ అనుకున్న స్థాయిలో కిక్ ఇవ్వలేకపోయాయి. వాటికంటే... 'తొలిప్రేమ'లోని 'నా మనస్సే...' పాట వినడానికి, చూడటానికి హాయిగా ఉంది. అలానే సీతారామశాస్త్రి 'రుద్రవీణ'కోసం రాసిన పాట పల్లవినీ సందర్భానుసారంగా వాడేశారు. ప్రథమార్థంలో స్టార్ హీరోలు ఇద్దరు ముగ్గురి డాన్సింగ్ స్టైల్ ను పవన్ కళ్యాణ్ అనుకరించడం సరదా ఉంది. బలమైన కథలేని కారణంగా... ఏదో సినిమాను అలా అలా నడిపేశాడు హరీశ్ శంకర్. పవన్ కళ్యాణ్ తెర మీద బాగానే ఉన్నాడు. 'హరిహర వీరమల్లు' లో మాదిరి డల్ గా లేడు. అలానే 'ఓజీ'లో కనిపించినంత క్రేజీగానూ లేడు. డైలాగ్స్ డెలివరీలో మాత్రం తనదైన రిథమ్ చూపించాడు. రాశీ ఖన్నా, శ్రీలీల తెర మీద ఉన్నారంటే ఉన్నారంతే! ద్వితీయార్థంలో వచ్చినా శ్రీలీల కాస్త బెటర్. అయితే ఆమె హైపర్ యాక్టివ్ నెస్ ను తగ్గించి ఉండాల్సింది. 'ఓజీ'లోని హీరోయిన్ పాత్ర, ఇందులో హీరోయిన్ పాత్ర ముగింపు ఒకేలా ఉన్నాయి. తమిళ నట దర్శకులు పార్తీబన్, కె.ఎస్. రవికుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించడం విశేషం. ఒకరిది పాజిటివ్ క్యారెక్టర్ అయితే, మరొకరిది నెగెటివ్ క్యారెక్టర్. ఈ సినిమా తర్వాత పార్తీబన్ కు తెలుగులో అవకాశాలు క్యూ కడతాయి. గౌతమి, రావు రమేశ్, మురళీమోహన్, ఎల్.బి. శ్రీరామ్, ప్రసాద్ బాబు, ఆనంద్, గుండు సుదర్శన్, సత్యం రాజేశ్, ప్రవీణ్, కమల్ కామరాజ్, టెంపర్ శివ, వంశీ చాగంటి ఇతర పాత్రల్లో కనిపిస్తారు. వీశీజఅవం

తమన్ నేపథ్య సంగీతం రోజు రోజుకు లౌడ్ గా తయారవుతోంది. సున్నితమైన సన్నివేశాల్లోనూ అతిగా దరువేసేస్తున్నాడు. ఆ శబ్ద కాలుష్యాన్ని భరించడం ఆడియన్స్ కు కష్టమే. ఈ సినిమాకున్న మైనస్ పాయింట్స్ థమన్ నేపథ్య సంగీతం బాదుడు కూడా ఒకటి అవుతుందనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో పద్నాలుగేళ్ళ తర్వాత వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'.... 'గబ్బర్ సింగ్' మ్యాజిక్ ను రిపీట్ చేయలేకపోయిందనే చెప్పాలి. అయితే హరీశ్ డైలాగ్స్ తో పాటు హీరో సర్దుబాటు చేసిన అతి తక్కువ కాల్షీట్స్ లో సినిమా అంతటా తనని ప్రజెంట్ చేసిన విధానానికిహేట్సాప్ చెప్పాలి. చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ మాత్రం రాజీ పడకుండా ఈ సినిమాను నిర్మించింది. ఏది ఏమైనా అటు అభిమానుల్లో కొందరిని, ఆడియన్స్ ను 'ఉస్తాద్' సంతృప్తి పరచలేక పోయాడన్నది వాస్తవం.

**రేటింగ్: 2.5/5**

**ట్యాగ్ లైన్: ఫ్యాన్స్ కోసమే!**

# ఉగాది పచ్చడి చేసిన సమంత..

## 'మా ఇంటి బంగారం' టీమ్ నుంచి ప్రత్యేక ప్రమోషన్



టాలీవుడ్ అగ్ర నటి సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ చిత్రం మే 15న విడుదల కాబోతుండగా.. వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర యూనిట్ ఒక వినూత్నమైన ఉగాది స్పెషల్ ప్రోమోను విడుదల చేసింది. దర్శకురాలు నందినీ రెడ్డి, సమంత కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనగా, ప్రముఖ యాంకర్ సుమ తనదైన శైలిలో సందడి చేశారు. ఈ ప్రోమోలో సమంత స్వయంగా ఉగాది పచ్చడి తయారు చేస్తూ, మామిడికాయలు కోస్తూ కనిపించడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సమంత పచ్చడి కలిపే విధానంపై సుమ వేసిన సెటైర్లు, వారి మధ్య జరిగిన సరదా సంభాషణలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

'ఓ బేబీ' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత సమంత, నందినీ రెడ్డి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా ఒక ఇంటెన్స్ క్రైమ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది. సమంత తన సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవీస్'పై ఈ చిత్రాన్ని నిర్మిస్తుండటం విశేషం. సమంత భర్త, ప్రముఖ ఫిల్మ్ మేకర్ రాజ్ నిడిమోరు ఈ చిత్రానికి కథను అందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌లో సమంత చీరకట్టులో పవర్‌ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌లు చేస్తూ కనిపించడంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. జీవితంలోని షడ్రుచులను



ప్రతిబింబించే ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను వివరిస్తూ సాగిన ఈ ప్రత్యేక కార్యక్రమం సినిమా ప్రమోషన్లకు కొత్త జోష్ ఇచ్చింది. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుని ఈ చిత్రం మే 15, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# ఇటు విడాకులు.. అటు త్రిష! రూ.35 కోట్ల..

# భారీ ప్రాపర్టీ అమ్మేసిన విజయ్




తమిళ సూపర్ స్టార్, తమిళగ వెట్రి కజగం అధినేత దళపతి విజయ్ తన ఆస్తులను విక్రయిస్తున్నారనే వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారింది. ముఖ్యంగా చెన్నైలోని అన్నా నగర్‌లో ఉన్న సుమారు రూ.35 కోట్ల విలువైన భారీ ప్రాపర్టీని ఆయన ఇప్పటికే అమ్మేసినట్లు కోలీవుడ్ వర్గాల్లో గట్టిగా వినిపిస్తోంది. గత ఏడాది కాలంగా ఈ ఆస్తికి సంబంధించిన బేరసారాలు జరుగుతున్నప్పటికీ, ఇటీవలే ఈ డీల్ అత్యంత వేగంగా ముగియడం వెనుక బలమైన కారణాలు ఉండొచ్చని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. దీనికి తోడు మరికొన్ని విలువైన ఆస్తులను కూడా విక్రయించేందుకు విజయ్ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

ఈ ఆస్తుల విక్రయం వెనుక ప్రధానంగా రాజకీయ కారణాలు ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. విజయ్ తన రాజకీయ ప్రయాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. పార్టీ కార్యకలాపాలు, ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం నిధుల సేకరణలో భాగంగానే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక వర్గం వాదిస్తోంది.

అయితే, మరికొందరు మాత్రం ఇది కేవలం పార్టీ అవసరాల కోసమే కాదని, తన ఆస్తులను లిక్విడేట్ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో రాజకీయంగా వచ్చే ఆరోపణలకు చెక్ పెట్టవచ్చని విజయ్ భావిస్తున్నట్లు పేర్కొంటున్నారు.

మరోవైపు, విజయ్ వ్యక్తిగత జీవితంలో నెలకొన్న కొన్ని పరిణామాలు కూడా ఈ ఆస్తుల అమ్మకానికి కారణమై ఉండొచ్చనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ఆయన భార్య సంగీతతో ఉన్న మనస్పర్థలు, ఆస్తి పంపకాలకు సంబంధించిన అంశాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం సాగుతోంది. మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, తమిళనాడులో ఎన్డీఏ–టీవీకే పొత్తు సినీనటి త్రిష చేతుల్లో ఉందని రాజకీయ వర్గాల్లో పెద్దఎత్తున ప్రచారం జరుగుతోంది.

ఈ ఎన్నికల్లో పాలక డీఎంకేదే పైచేయి అని, విపక్ష ఎన్డీఏపై 5% ఓట్ల ఆధిక్యంతో ఉందని పలు సర్వేలు చెబుతున్నాయి. ఇదే క్రమంలో విజయ్ పార్టీకి 12% ఓట్లు రావచ్చని అంచనా వేసిన నేపథ్యంలో ఎన్డీఏ నేతలు అప్రమత్తమయ్యారు. ఎలాగైనా విజయన్‌ను తమ వైపు తిప్పుకొనేందుకు సామ దాన భేద దండోపాయాలను ప్రయోగిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

విజయ్ నటించిన 'జననాయగన్' సినిమాకు కేంద్ర సెన్సార్ బోర్డు నుంచి క్లియరెన్స్ రాకపోవడంతో, ఆయనకు సన్నిహితురాలిగా భావిస్తున్న త్రిష ముంబైలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఆ తర్వాతే విజయ్ సీబీఐ విచారణ నుంచి సజావుగా బయటకు రావడం, సెన్సార్ బోర్డు సినిమాను పునఃపరిశీలించేందుకు అంగీకరించడం గమనార్హం.

వచ్చే ఏప్రిల్ 23న జరగనున్న తమిళనాడు ఎన్నికల్లో విజయ్ ఏ పాత్ర పోషిస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆయన ఒంటరిగానే పోరులోకి దిగుతారా లేదా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకుంటారా అనే ఉత్కంఠ కొనసాగుతోంది. తాజా సర్వేల ప్రకారం విజయ్ ఈ ఎన్నికల్లో 'కింగ్ మేకర్'గా అవతరించే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. ఎన్డీఏతో పొత్తు దిశగా అడుగులు పడుతున్నాయనే వార్తలు ఒకవైపు, త్రిష రాయబారం మరోవైపు తమిళ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఆయన ఆస్తుల విక్రయం వెనుక ఉన్న అసలు కారణం వ్యక్తిగతమా లేక రాజకీయ వ్యూహమా అనేది స్పష్టత రావాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ఇదిలాఉంటే.. తాజాగా బుధవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో విజయ్ మాత్రం నేను సెక్యులరిస్టును అని ఎవరితో పొత్తు పెట్టుకునే అవకాశం లేదని, ఒంటరిగానే ఎన్నికల్లో తలబడతానని స్పష్టం చేయడం విశేషం.




# నేడు గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ వేడుక..

# సర్వం సిద్ధం!

## కార్యక్రమాల వివరాలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ రెండో ఎడిషన్ 2025 ప్రధానోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఈ రోజు (గురువారం, మార్చి 19)న హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న ఈ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి, ఉలగనాయగన్ కమల్ హాసన్, కింగ్ నాగార్జున, అక్కినేని అఖిల్, నాగ చైతన్య, రష్మిక మందన్న, ఖుష్బూ సుందర్, సజా అలీ, మాధురి దీక్షిత్ నేనే, శోభిత ధూళిపాళ, రితేష్ దేశ్‌ముఖ్, జెనీలియా దేశ్‌ముఖ్ వంటి ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొననున్నారు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు సంబంధిత శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్కమార్క ముఖ్య అతిథులుగా విచ్చేసి అవార్డు గ్రహీతలకు పుసస్కారాలు అందజేసి సన్మానించనున్నారు.

ఇదిలాఉంటే.. ఈ అవార్డుల వేడుకకు సుమ కనకాల, ప్రదీప్ మాచిరాజు ఈ కార్యక్రమాన్ని హోస్ట్ చేయనున్నారు. నిధి అగర్వాల్ వంటి స్టార్ హీరోయిన్ల ప్రత్యేక ప్రదర్శణలు, శ్రేయా ఘోషల్, దేవి శ్రీ ప్రసాద్ , మంగ్లీ లైవ్ ప్రదర్శనలతో సందడి చేయనున్నారు. ఇవేకాకుండా తెలంగాణ సంప్రదాయాలను ప్రతిబింబించేలా వనజ ఉదయ్ డాన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రదర్శనలు హైలెట్ కానున్నాయి. నిఖిల్ విజయేంద్ర, దౌలత్ సుల్తానా కలిసి అతిథులను ఆహ్వానించనున్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ని
"పాఠక దేవుళ్ళ కోసం " " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....





మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



# ఆరోగ్య ధాత్రి



# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!

ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.



విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9


విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హాలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.
ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బదుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయిలు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# పేగులు బాగుండాలంటే..


ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.


మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# కాశీబుగ్గ ఆలయంలో కమిటీ వివాదం.





●కాశీబుగ్గ సీతారామాంజనేయ స్వామి ఆలయం – నూతన కమిటీకి భక్తుల విస్తృత మద్దతు!!
●నూతన కమిటీకి మద్దతు -- పాత కమిటీ అభ్యంతరాలు.
●వాట్సప్ ఆరోపణలు నిరాధారం..? నూతన కమిటీ, భక్తుల స్పందన!
●అర్ధాంతరంగా నూతన కమిటీ ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ, దానిని రద్దు చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల పేరుతో ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్‌కు పిర్యాదు?



ఆలయ అభివృద్ధి కమిటీ, స్థానిక పెద్దల పేరిట అర్ధాంతరంగా నూతన కమిటీ ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ, ఆ కమిటీని తక్షణమే రద్దు చేయాలని ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్‌కు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు స్థానిక పెద్దల పిర్యాదు లెటర్..

నేటిధాత్రి, కాశీబుగ్గ :
వరంగల్ కాశీబుగ్గ శ్రీ సీతారామాంజనేయ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతన కమిటీ నియామకం వివాదాస్పదంగా మారింది. ఒకవైపు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొత్త కమిటీకి స్థానిక భక్తులు మద్దతు తెలుపుతుండగా, మరోవైపు పాత కమిటీ సభ్యులు, కొందరు స్థానిక పెద్దలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.
ప్రభుత్వ ఆదేశాల మేరకు భూక్య మోతిలాల్, వెలిశాల మధుమతి, పోతన లక్ష్మి నరసయ్య, కుడికాల కోటి, లకుం భాస్కర్‌లను ధర్మకర్తలుగా నియమించినట్లు అధికారులు తెలిపారు. ఆలయ అభివృద్ధి, నిర్వహణను మెరుగుపర్చడమే లక్ష్యమని పేర్కొన్నారు.
అయితే, ఈ నియామకాన్ని వ్యతిరేకిస్తూ పాత కమిటీ సభ్యులు ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. నిబంధనలు పాటించకుండా అర్ధాంతరంగా కమిటీ ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ, దానిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.
ఇదిలా ఉండగా, సోషల్ మీడియా, వాట్సప్‌లో వస్తున్న ఆరోపణలను స్థానిక భక్తులు ఖండిస్తున్నారు. కమిటీలో స్థానికులకే ప్రాధాన్యం ఇచ్చినట్లు చెబుతూ, దేవాదాయ శాఖ ద్వారా నిధులు రావడం ఆలయ అభివృద్ధికి దోహదమవుతుందని అభిప్రాయపడుతున్నారు.
మరోవైపు ఆలయ నిధుల వినియోగంపై వివాదం నెలకొంది. పూజలు, ఉత్సవాల పేరుతో సేకరించిన విరాళాలు, అయ్యప్ప స్వామి సేవల నిధులు, సీతారాముల కళ్యాణం చందాలపై పూర్తి వివరాలు పాత ఆలయ కమిటీ వెల్లడించాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఆలయ స్థల రక్షణ కోసం కాంపౌండ్ నిర్మాణం చేపట్టకపోవడంపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.
ఆలయ వ్యవహారాల్లో రాజకీయ జోక్యం పెరిగిందన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి.



ఆలయ అభివృద్ధి కమిటీ, స్థానిక పెద్దల పేరిట అర్ధాంతరంగా నూతన కమిటీ ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ, ఆ కమిటీని తక్షణమే రద్దు చేయాలని ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్‌కు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు స్థానిక పెద్దల పిర్యాదు లెటర్..

పోయిన ఏడాది శ్రీ రామనవమి రోజు ఫ్లెక్సీలు ఏర్పాటు విషయంలో ఆలయ కమిటీ రాజకీయం చేశారని నూతన కమిటీ ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో నిధుల జమా–ఖర్చులపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.
మొత్తంగా, కాశీబుగ్గ శ్రీ సీతారామాంజనేయ ఆలయ వ్యవహారం ప్రస్తుతం మద్దతు--వ్యతిరేకతల మధ్య కొనసాగుతుండగా, పారదర్శకత, అభివృద్ధి అంశాలు ప్రధాన చర్చగా మారాయి.




# ఆరోగ్యానికి ఆయుర్వేద మార్గం

## "సాయిప్రియ పంచకర్మ" సెంటర్

●ఉగాది పండుగ సందర్భంగా ప్రత్యేక రాయితీలు..
●పంచకర్మ చికిత్సలు పూర్తి సహజ పదార్థాలతో నిర్వహిస్తున్నాం..
●బిబి డాక్టర్. సాయిప్రియ బిఏఎంఎస్, ఎండి




నేటిధాత్రి, వరంగల్,
ఆధునిక జీవన శైలిలో ఏర్పడుతున్న శారీరక, మానసిక ఒత్తిడులకు సహజమైన పరిష్కారం ఆయుర్వేదం అని వైద్యులు చెబుతున్నారు. ఈ దిశగా వరంగల్ నగరంలోని రామన్నపేట ప్రాంతంలో సాయిప్రియ ఆయుర్వేద పంచకర్మ స్పెషాలిటీ సెంటర్ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య సేవలను అందిస్తోంది. ఈ సెంటర్‌లో డా. సాయిప్రియ బిఏఎంఎస్, ఎండి పర్యవేక్షణలో పంచకర్మ, డిటాక్స్ థెరపీ, హోలిస్టిక్ హెల్త్ ప్రోగ్రాములు నిర్వహిస్తున్నారు. ఆయుర్వేద సిద్ధాంతాల ప్రకారం శరీరంలో మలినాలను బయటకు పంపి, కొత్త ఉత్సాహం నింపే విధంగా చికిత్సలు అందిస్తున్నారు. జాయింట్ మరియు వెన్నునొప్పులు, సయాటికా, పక్షవాతం, కిడ్నీ రాళ్ళు, పీసీఓఎస్, చర్మ వ్యాధులు, బరువు తగ్గించే థెరపీలు, వంటి చికిత్సలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయి. డాక్టర్ సాయిప్రియ మాట్లాడుతూ, "పంచకర్మ చికిత్సల ద్వారా శరీరం శుద్ధి చెంది, దీర్ఘకాలిక నొప్పులు, హార్మోనల్ సమస్యలు మరియు ఒత్తిడి సంబంధిత సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది" అని చెప్పారు. ఈ కేంద్రంలో అభ్యంగం, శిరోధారా, నస్య, వమనం, విరేచనం, బస్తి వంటి సంప్రదాయ పంచకర్మ చికిత్సలు పూర్తి సహజ పదార్థాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇవి శరీరంలోని దోషాలను సమతుల్యం చేస్తూ, మానసిక ప్రశాంతతను కల్గిస్తాయి అని అన్నారు. ఆసక్తి గల వారు వివరాలకు 8985600823 ఈ నంబర్ లో సంప్రదించవచ్చని కేంద్ర ప్రతినిధులు తెలిపారు. ఈ క్లినిక్ వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక రామన్నపేటలో అందరికీ అందుబాటులో ఆయుర్వేద వైద్య సేవలు అందిస్తుంది.




ప్రసవానంతర సంరక్షణ, బ్యూటీ పంచకర్మ

# నేడు కాంగ్రెస్ అధికారంలో ఉంది..

# రేపు జాగృతి అధికారంలోకి రావచ్చు: కవిత

●సంప్రదాయబద్ధంగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు.. పంచాంగ శ్రవణం చేసిన వేద పండితులు
●ఉగాది వేడుకల సందర్భంగా తెలంగాణ జాగృతి ప్రజా బడ్జెట్ 2026 – 27 విడుదల చేసిన కల్వకుంట్ల కవిత
●రూ.2,15,200 కోట్లతో జాగృతి ప్రజా బడ్జెట్
●ఇక నుంచి ఏటా ఉగాది రోజు జాగృతి ప్రజా బడ్జెట్
●ప్రభుత్వం పెట్టే బడ్జెట్ లో మా బడ్జెట్ ప్రతిపాదనలను తీసుకోవాలి
●తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, నేటిధాత్రి:
రూ. 2,15,200 కోట్లతో ప్రజాబడ్జెట్ ను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రతిపాదించారు. ఉగాది సందర్భంగా తెలంగాణ జాగృతి తరఫున ప్రజా బడ్జెట్ ప్రవేశ పెడుతున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. ఇక నుంచి ఏటా ఉగాది రోజు జాగృతి తరఫున ప్రజా బడ్జెట్ ఉంటుందన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచాంగ శ్రావణం చేశారు. ఉగాది వేడుకల్లో కల్వకుంట్ల కవిత, అనిల్ దంపతులు, తెలంగాణ జాగృతి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.
ఉగాది వేడుకల అనంతరం తెలంగాణ జాగృతి ప్రజాబడ్జెట్ ప్రతిపాదనలను కవిత ప్రకటించారు. ఈ ఏడాది రూ. 2 లక్షల 15 వేల 2 వందల కోట్లతో ప్రజాబడ్జెట్ ప్రతిపాదిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా 3 లక్షల కోట్లకు పైగా అంచనాలతో రేపు బడ్జెట్ ప్రవేశపెట్టనుందని, తాము మాత్రం 2 లక్షల 15 వేల కోట్లతోనే బడ్జెట్ ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వానికి అదనంగా మరో లక్ష కోట్ల వరకు బడ్జెట్ కేటాయింపులు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఆ మొత్తం గాంధీ కుటుంబ సభ్యులే కాదు తమకు నచ్చిన వారి పేర్లతో పథకాలు ప్రకటించుకోవచ్చన్నవారు. తాము ప్రతిపాదించిన మొత్తం ప్రజా సంక్షేమం, రాష్ట్ర పురోగతికి ఉపయోగపడేలా ఉంటుందని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన సూచనల మేరకే తాము ఈ ప్రజా బడ్జెట్ ను కేటాయించామన్నారు. ప్రజా బడ్జెట్ లో విద్య, వైద్యం, సంక్షేమానికి పెద్ద పీట వేశారు.

### ప్రజా బడ్జెట్ లో కేటాయింపులు

విద్యారంగానికి రూ. 30 వేల కోట్లు, వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 25 వేల కోట్లు, యూనివర్సిటీ విద్యకు రూ. 2 వేల కోట్లు వృద్ధులు, వికలాంగులు సహా ఇతర పింఛన్లకు రూ. 25 వేల కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు రూ. 20 వేల కోట్లు, తెలంగాణ ఉద్యమకారులకు ఇండ్లు, అమరవీరుల కుటుంబాలకు పెన్షన్లకు రూ. 5 వేల కోట్లు, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12 వేల ఆర్థిక సాయం అందజేయడానికి రూ. 100 కోట్లు, 18 ఏళ్లు నిండిన యువతులకు స్కూటీల పంపిణీకి రూ. 5 వేల కోట్లు, రైతులు, కౌలు రైతులకు ఎకరానికి రూ. 15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వడంతో పాటు రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేల సాయం అందించడానికి రూ. 35 వేల కోట్లు, 16 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం సాయం చేయడానికి రూ. 5 వేల కోట్లు, బీసీల సంక్షేమానికి రూ. 20 వేల కోట్లు, ఎస్సీ ల సంక్షేమానికి రూ. 18 వేల కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ. 10 వేల కోట్లు, మైనారిటీల సంక్షేమానికి రూ. 5 వేల కోట్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ సాయంతో పాటు తులం బంగారం ఇవ్వడానికి రూ. 10 వేల కోట్లు, ఎంఎస్ఎంఈలు, పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాల కోసం రూ. 10 వేల కోట్లు, 50 ఏళ్లు నిండిన కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 500 పింఛన్ ఇస్తే కేంద్ర ప్రభుత్వం రూ. 5,500 కలిపి ఇస్తుంది.. దీనిని సద్వినియోగం చేసుకొని లక్ష మంది కళాకారులకు పింఛన్ ఇవ్వడానికి రూ. 100 కోట్లను ప్రజా బడ్జెట్ లో కేటాయింపులు చేశారు. ఇదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ లో కేటాయింపులు జరిపిన తర్వాత కూడా లక్ష కోట్ల మిగులు ఉంటుందని కవిత అన్నారు. తాము ప్రతిపాదించిన బడ్జెట్ కారణంగా రాష్ట్ర పురోగతితో పాటు సంపద సృష్టి జరుగుతుందని అన్నారు.

### ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు

ఉగాది కొత్త సంవత్సరం ఆరంభానికి నాంది అన్నారు. ఉగాది రోజు మంచి చేసేలా జాగృతి నాయకులు, కార్యకర్తలంతా కంకణబద్ధలవ్వాలని పిలుపునిచ్చారు. పక్క వాళ్ల బాగుకోసం ప్రాణాలిచ్చే నేల తెలంగాణ అని అన్నారు. ఆ సంకల్పాన్ని తీసుకొని ప్రజల కోసం పనిచేయాలని జాగృతి నాయకులకు సూచించారు. శ్రీ పరాభవనామ సంవత్సరం సందర్భంగా జాగృతి కార్యాలయంలో పంచాంగ శ్రావణం జరపటం ఆనందంగా ఉందన్నారు. సనాతన ధర్మం ఎంతో గొప్పదని, ఆ సంస్కృతి గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని కోరారు. పరాభవనామ సంవత్సరం అంటే అవమానాలు కాదని... అమ్మవారు, శివుడు కలిసి ఉండే సంవత్సరమని చెప్పారు. ఈ ఏడాది తెలుగు ప్రజలు, తెలంగాణ ప్రజలకు మంచి జరగాలని ఆకాంక్షించారు.




# ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన మంత్రి తుమ్మల



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో నిర్వహించనున్న 'ప్రజా పాలనలో రైతు ఉత్సవాలకు' హాజరు కలవాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. ఈరోజు(గురువారం) ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి తుమ్మల.. ఉత్సవాల నిర్వహణ, రైతు భోరోసా నిధుల విడుదలపై చర్చించారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 19వ తేది నుంచి 22వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు 'ప్రజా పాలనలో రైతు ఉత్సవాలను' ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు రైతులను భాగస్వామ్యం చేస్తూ, వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని, ప్రభుత్వ లక్ష్యాలను ఈ ఉత్సవాల ద్వారా చాటి చెప్పనున్నారు. ఈ ఉత్సవాల్లో అత్యంత కీలక ఘట్టం ఈ నెల 22వ తేదీన చోటు చేసుకోనుంది. రైతు ఉత్సవాల ముగింపు వేదికగా, రాష్ట్రంలోని అన్నదాతలందరికీ ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న 'రైతు భరోసా' నిధులను ప్రభుత్వం విడుదల చేయనుంది. ఈ వేదిక ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి సాయాన్ని జమ చేసే ప్రక్రియకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారు.

# తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని, గవర్నర్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
నూతన సంవత్సరాది ఉగాది సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ పరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా తెలుగులో ప్రత్యేకంగా తన సందేశాన్ని పోస్ట్ చేశారు. 'ఉగాది పండుగ సంప్రదాయాలకు నెలవుగా ఉంటూనే, నూతన శక్తికి, సరికొత్త ఆరంభానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో ఆనందం, విజయం, సంపూర్ణ ఆరోగ్యం నింపాలని ప్రార్థిస్తున్నా. ప్రతి ఒక్కరూ తమ ఆకాంక్షలను నెరవేర్చుకుని, సమాజానికి సానుకూలంగా సేవలందించేలా ఈ ఏడాది స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షిస్తున్నా. అని పేర్కొన్నారు.
తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పరాభవనామ ఉగాది సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిలాగే, జీవితంలోని కష్టసుఖాలను, సవాళ్లను ఆశావాద దృక్పథంతో స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త సంవత్సరం అందరికీ శాంతి, శ్రేయస్సు, ఆరోగ్యం, ఆనందాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ నూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలకు శుభం, అదృష్టం తీసుకురావాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

# పరాభవం మన దేశానికి కాదు.. దేశద్రోహులకు మాత్రమే: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
జీవితం షడ్రుచుల సమ్మేళనమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఐక్యతతోనే సవాళ్లను జయించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో 'పరాభవ నామ సంవత్సర' ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు పంచాంగం వినిపించారు. రాష్ట్ర ప్రజలకు, తెలుగు వారందరికీ కిషన్‌రెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు.

### శత్రువులకు, దేశద్రోహులకు పరాభవం..

పరాభవ నామ సంవత్సరంలో 'పరాభవం' అనే పదం మన దేశానికి కానీ, మన ప్రజలకు కానీ వర్తించదని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ పరాభవం కేవలం మన దేశ ఎదుగుదలను ఓర్వలేని శత్రువులకు, దేశద్రోహులకు మాత్రమేననే విషయం మనం గుర్తించాలని అన్నారు. భారతదేశం పుణ్యభూమి, పవిత్రమైన దేశమని చెప్పుకొచ్చారు. ఈ నూతన సంవత్సరం మనందరికీ శుభ ఫలితాలనే అందించబోతోందని అన్నారు. పండితులు వివరించిన పంచాంగం ప్రకారం.. ఈ ఏడాది దేశానికి ఎంతో మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పుష్కలంగా పండుతాయని వివరించారు. ప్రజలందరూ ఎలాంటి సమస్యలు లేకుండా సుఖసంతోషాలతో జీవించబోతున్నారన్నారు. ఒకవేళ ఏవైనా సవాళ్లు ఎదురైనా, వాటిని సమర్థవంతంగా అధిగమించే శక్తి మనకు ఉందని తెలిపారు.

### పలు దేశాలు శాంతిభద్రతల సమస్యలతో సతమతం..

ప్రపంచంలోని అనేక దేశాలు నేడు యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు, శాంతిభద్రతల సమస్యలతో సతమతమవుతున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. కానీ, భారతదేశం మాత్రం ప్రధానమంత్రి నరేంద్రమోదీ శక్తిమంతమైన నాయకత్వంలో అభివృద్ధి పథంలో నిరంతరం దూసుకుపోతోందని చెప్పుకొచ్చారు. దేశ ప్రజలు ఐక్యంగా నిలబడి, ఏ సమస్యనైనా ఎదుర్కొనే ఆత్మవిశ్వాసంతో ఉన్నారని.. ఇది మనందరికీ గర్వకారణమని తెలిపారు. ఉగాది పచ్చడిలోని షడ్రుచులు మన జీవితానికి ప్రతీక అన్నారు.

### అవన్నీ కలగలిసి ఉండటమే జీవితం..

సుఖదు:ఖాలు, కష్టనష్టాలు అన్నీ కలగలిసి ఉండటమే జీవితమని కిషన్‌రెడ్డి చెప్పుకొచ్చారు. వాటన్నింటినీ ఐక్యతతో, సహనంతో ఎదుర్కోవడమే ఉగాది మనకు ఇచ్చే గొప్ప సందేశమని తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో భారతదేశానికి మరింత అభివృద్ధి, శాంతి, సుభిక్షం కలగాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999